




# విభారే
తెలుగు దినపత్రిక
VIBHARE TELUGU DAILY








PUBLISHED FROM KURNOOL | ఎడిటర్ : ఆవుల విజయ భాస్కర రెడ్డి | ఆదివారం 21-07-2024 | సంపుటి : 06 | సంచిక : 305 | పేజీలు : 8 | వెల : రూ 3-00


## కేంద్రం నుంచి రావాల్సిన నిధుల కోసం కృషి చేయాలి : ఎంపీలకు చంద్రబాబు దిశానిర్దేశం



అమరావతి :ఈనెల 22 నుంచి ప్రారంభం కానున్న పార్లమెంట్ సమావేశాలసందర్భంగాటీడీపీఎంపీలకు , ఆ పార్టీ అధ్యక్షుడు, ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు పలు అంశాలపై దిశానిర్దేశం చేశారు. ఎంపీలు, మంత్రులు పాల్గొన సమావేశంలో పార్లమెంట్‌లో అనుసరించాల్సిన వ్యూహాలపై చర్చించారు. కేంద్రం నుంచి రావాల్సిన నిధుల కోసం కృషి చేయాలని సూచించారు.అమరావతి పోలవరం ప్రాజెక్టులకు రావాల్సిన నిధులపై దృష్టిని సారించాలని తెలిపారు. జల్‌జీవన్ కృషి సించాయీ యోజక కింద రావాల్సిన నిధులు, వివిధ ప్రాజెక్టులకు భూముల కేటాయింపుపై చర్చ, విశాఖ స్టీల్ ప్లాంట్ ను మళ్లీ గాడిన పెట్టేందుకు చేపట్టాల్సిన అంశాలపై చర్చించారు. విభజన హామీల పరిష్కారానికి కృషి చేయాలని చంద్రబాబు ఎంపీలకు సూచించారు. కేంద్రంతో సమన్వయం కోసం ఇప్పటికే ఒక్కో ఎంపీకి ఒక్కో శాఖ కేటాయింపు చేశానని గుర్తు చేశారు.

## వైఎస్ జగన్ పాలనలో ఆంధ్రప్రదేశ్‌కు తీరని నష్టం: కేంద్ర మంత్రి రామ్మోహన్‌నాయుడు



అమరావతి : ఐదేండ్ల వైఎస్ జగన్ పాలనలో ఆంధ్రప్రదేశ్‌కు తీరని నష్టం జరిగిందని కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు ఆరోపించారు. ఆయన పాలనలో అవతవకలు జరిగినట్టు కేంద్రం కూడా వెల్లడించిందని పేర్కొన్నారు. టీడీపీ ఎంపీల సమావేశం అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం కేంద్రంతో సమన్వయం చేసుకుంటుందని వివరించారు.విశాఖ స్టీల్ ప్లాంట్ ఎట్టిపరిస్థితుల్లోనూ ప్రైవేటీకరణ జరగదని స్పష్టం చేశారు. అసెంబ్లీ సమావేశాల్లో మూడు శ్వేత పత్రాలు విడుదల చేయనున్నారని చెప్పారు. కేంద్ర నిధులను జగన్ ప్రభుత్వం దారి మళ్లించిందని, కేంద్ర పథకాల అమలుకు రాష్ట్ర ప్రభుత్వం తన వాటా ఇవ్వకపోవడంతో కేంద్ర పథకాలు ఆగాయని ఆరోపించారు .కేంద్రం నుంచి నిధులు తెచ్చే బాధ్యత తమపై ఉందని విజయవాడ ఎంపీ కేశినేని చిన్ని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తో శనివారం టీడీపీ పార్లమెంటరీ స్థాయి సమావేశంలో బడ్జెట్ అంశంపై అనుసరించాల్సిన వ్యూహంపై చర్చించామని తెలిపారు. శాంతి భద్రతల పరిరక్షణకు రాష్ట్ర ప్రభుత్వం ప్రాధాన్యం ఇస్తుందని వెల్లడించారు. ఢిల్లీ వేదికగానే జగన్ దుష్ప్రచారాన్ని తిప్పి కొడతామని తెలిపారు.

# కుండపోత వర్షాలు..



అమరావతి,జూలై20: గత రెండ్రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలు ఏపీలోని పలు జిల్లాలను అతలాకుతలం చేస్తున్నాయి. ఉమ్మడి విశాఖ జిల్లాను భారీ వర్షాలు ముంచెత్తాయి. విశాఖ జిల్లాలో భారీ వర్షాల కారణంగా విద్యాసంస్థలకు కలెక్టర్ సెలవు ప్రకటించారు. అనకాపల్లి జిల్లాలో కల్యాణపులోవ జలాశయం నీటిమట్టం గరిష్ఠ స్థాయికి చేరింది. జలాశయం రెండు గేట్లు ఎత్తి నీటిని దిగువకు విడుదల చేస్తున్నారు. దీంతో లోతట్టు ప్రాంతాల ప్రజలను అధికారులు అప్రమత్తం చేశారు. తాండవ జలాశయం ప్రస్తుత నీటిమట్టం 365 అడుగులుగా ఉంది. మరోవైపు తాడిగిరి వంతెన పైనుంచి వరద ప్రమాదకరంగా ప్రవహిస్తోంది. దీంతో 10 గ్రామాలకు రాకపోకలు నిలిచిపోయాయి. వర్షానికి అనకాపల్లి జిల్లాలో వరినాట్లు కొట్టుకుపోవడంతో రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.శ్రీకాకుళం జిల్లా వ్యాప్తంగా కురుస్తున్న వర్షాలపై కలెక్టర్ స్వప్నిల్ దినకర్‌తో మంత్రి అచ్చెన్నాయుడు మాట్లాడారు. అధికారులంతా అందుబాటులో ఉండాలని ఆదేశించారు. మత్స్యకారులెవరూ చేపల వేటకు వెళ్లవద్దని సూచించారు. సహాయ చర్యలకు ఎన్డీఆర్ఎఫ్ సిబ్బందిని వినియోగించుకోవాలని సూచించారు. ఉమ్మడి విజయనగరం జిల్లాల్లో ఎడతెరిపి లేని వర్షం కురుస్తోంది. భారీ వర్షాలతో పలు ప్రాంతాల్లో వాగులు, వంకలు పొంగిపొర్లుతున్నాయి. జిల్లాలోని విద్యా సంస్థలన్నింటికీ సెలవు ప్రకటించారు. అల్లూరి జిల్లా కొయ్యూరు మండలం రామరాజుపాలెం వద్ద వంతెనపై వరద ప్రవహిస్తోంది. దీంతో కేడీపేట-చింతపల్లి మధ్య రాకపోకలు నిలిచిపోయాయి.రాజవొమ్మంగి మండలం ఎర్రంపాడు వద్ద వరద ఉద్ధృతి పెరిగింది. మరోవైపు వట్టిగెడ్డ జలాశయం పొర్లుకాలువ ఉద్ధృతంగా ప్రవహిస్తోంది. చింతూరు-కుయుగురు మధ్య వంతెన పై నుంచి వాగు ప్రవహిస్తుండటంతో..ఏపీ, ఒడిశా మధ్య రాకపోకలు తాత్కాలికంగా నిలిచిపోయాయి. ఉమ్మడి కృష్ణా జిల్లాలో ఎడతెరిపిలేని వర్షాలు కురుస్తున్నాయి. ఎగువన కురుస్తున్న భారీ వర్షాలతో ప్రకాశం బ్యారేజ్‌కు భారీగా వరద పోటెత్తింది. బ్యారేజ్ నుంచి కాల్వల ద్వారా 3 వేల క్యూసెక్కులు విడుదల చేస్తున్నారు. లోతట్టు ప్రాంతాల్లో ప్రజలను అధికారులు అప్రమత్తం చేశారు. వర్షాల కారణంగా కృష్ణా, ఎన్టీఆర్ జిల్లాల్లో విద్యాసంస్థలకు సెలవు ప్రకటించారు. పులిచింతల ప్రాజెక్టుకు క్రమంగా వరద పెరుగుతోంది. ప్రాజెక్టు పూర్తిస్థాయి నీటిమట్టం 175 అడుగులు కాగా.. ప్రస్తుత నీటిమట్టం వంద అడుగులకు చేరుకుంది. ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లాలో ఎడతెరిపి లేని వర్షాలు కురుస్తున్నాయి. భారీ వర్షాలకు వరి పంట నీటిలోనే నానుతోంది. కోనసీమ, కాకినాడ జిల్లాల్లో 12 వేల హెక్టార్లకుపైగా వరి నాట్లు నీటమునిగాయి. రాజమహేంద్రవరం వద్ద గోదావరిలో వరద ప్రవాహం నిలకడగా ఉంది. ధవళేశ్వరం కాటన్ ఆనకట్ట వద్ద 7.8 అడుగుల నీటిమట్టం కొనసాగుతోంది. తూర్పు, మధ్య, పశ్చిమ డెల్టా కాల్వలకు 1800 క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తున్నారు. సముద్రంలోకి 3 లక్షల 9 వేల క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తున్నారు. తూర్పు గోదావరి జిల్లాలోని గండి పోచమ్మ అమ్మవారి ఆలయం వద్ద గోదావరి ఉద్ధృతంగా ప్రవహిస్తోంది. అమ్మవారి ఆలయం గోపురం వరకు వరద నీరు చేరింది. అమ్మవారి ఆలయం వద్ద ఇళ్లు పూర్తిగా నీట మునిగాయి. వరద పెరుగుతున్న నేపథ్యంలో అమ్మవారి దర్శనాలు పూర్తిగా నిలిపివేశారు. ఆ ఆలయం నుంచి పాపికొండల విహారయాత్ర నిలిచి పోయింది.

# దేశ ఆర్థిక అభివృద్ధిలో గనుల పాత్ర ముఖ్యమైనది

### కేంద్ర మంత్రికిషన్ రెడ్డి

హైదరాబాద్ ,జూలై 20 బేగంపేటలోని వివంతా హోటల్ లో జరిగిన మినరల్ ఎక్స్ప్లోరేషన్ హ్యాకథాన్, క్రిటికల్ మినరల్ రోడ్ షో లో కేంద్రమంత్రి కిషన్ రెడ్డి పాల్గొన్నారు.ఈ సందర్భంగా కిషన్ రెడ్డి మాట్లాడుతూ గనుల కు సంబంధించి ఇది చాలా ముఖ్యమైన సమయం సందర్భం. ప్రభుత్వ-ప్రైవేటు రంగ భాగస్వామ్యంలో గనుల తవ్వకం లో నూతన ఆవిష్కరణలతో పాటు మైనింగ్ సంబంధిత వర్గాల సంక్షేమం విషయంలో మా ప్రభుత్వం నూతన ఆవిష్కరణలతో వైవిధ్యంగా ముందుకు వెళ్తున్నామని అన్నారు.ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంలోవారిచొరవ తో భారత ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేయడంతో పాటు. స్వయం సమృద్ధి ని పెంచడమే మా ప్రభుత్వం లక్ష్యం. పారదర్శకతతో మైనింగ్ ప్రభావిత ప్రాంతాల్లోని ప్రజల సంక్షేమం,క్లీన్ ఎనర్జీని పెంపొందించడం మా ఉద్దేశం. భారత దేశాన్ని ప్రపంచంలో మూడో అతి పెద్ద ఆర్థిక వ్యవస్థ ను రూపొందించడం, 2047 నాటికి అభివృద్ధి చెందిన దేశంగా తీర్చిదిద్దడం మా లక్ష్యం.



ఈ సాధనలో మైనింగ్ సెక్టార్ ముఖ్యమైన పాత్ర పోషించనుంది మైనింగ్ సెక్టార్ భాగస్వామ్యం తప్పనిసరని అన్నారు.బలమైన మైనింగ్, మినరల్స్ సెక్టార్ లేకుండా స్వయం సమృద్ధి సాధ్యం కాదని ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ చెప్పారు. ఈ రెండూ మన ఆర్థిక వ్యవస్థకు మూల స్తంభాలు. మన దేశం వేగంగా అభివృద్ధి చెందుతోంది. దాంతో పాటే మినరల్స్ కు డిమాండ్ పెరుగుతున్నది. అందుకే ఆధునిక టెక్నాలజీతో ఖనిజ సంపదను అన్వేషించాల్సిన సమయం ఇది. దీని కోసం ద్వారాఎక్స్ టెన్సివ్ జియోలాజికల్‌డేటాను రూపొందించాం.ఎక్స్‌ప్లోరేషన్‌ను పెంచడానికినేషనల్ మినరల్ ఎక్స్ ప్లోరేషన్ ట్రస్ట్ ను కూడా ఏర్పాటు చేశాం. మినరల్ ఎక్స్ ప్లోరేషన్ కోసం ప్రైవేట్ కంపెనీలను కూడా నోటిఫై చేశాము. ద్వారా నేషనల్‌జియో సైన్స్ డేటా డిపాజిట రీపై బేస్ లైన్‌జియోసైన్‌డేటాను అందుబాటు లోకి తెచ్చాం. భవిష్య త్తులో సీస్మిక్ రిఫ్లెక్షన్స్, ఎలెక్ట్రో మాగ్నెటిక్ ఫీల్డ్ ప్రయోగం ఇంకా అడ్వాన్స్డ్ డేటా అందుబాటులోకి తెస్తాం.

## మనం పోరాటం చేయకపోతే ఈ దారుణాలు ఆగవు.. వైసీపీ ఎంపీలతో వైఎస్ జగన్

ఏపీలో హింసాత్మక ఘటనలపై పార్లమెంటులో గళమెత్తాలని వైసీపీ ఎంపీలకు ఆ పార్టీ అధినేత వైఎస్ జగన్ సూచించారు. రాష్ట్రపతి పాలనకు డిమాండ్ చేయాలన్నారు. గుంటూరు జిల్లా తాడేపల్లి క్యాంప్ కార్యాలయంలో శనివారం వైసీపీ పార్టీ పార్లమెంటరీ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా పార్లమెంటు సమావేశాల నేపథ్యంలో అనుసరించాల్సిన అంశాలపై వైసీపీ లోక్‌సభ, రాజ్యసభకు చెందిన 15 మంది ఎంపీలకు దిశానిర్దేశం చేశారు.ఈ సందర్భంగా జగన్ మాట్లాడుతూ.. ఏపీలో శాంతి భద్రతల పరిరక్షణలో తీవ్ర వైఫల్యం చెందాయని అన్నారు. వైసీపీ నేతలు, కార్యకర్తలపై దాడులు జరుగుతున్నాయని ఆందోళన వ్యక్తంచేశారు. వినుకొండలో జరిగిన హత్య ఘటన పరాకాష్ట అని అన్నారు. రాష్ట్రంలో వైసీపీ కార్యకర్తలపై జరుగుతున్న దాడులపై పార్లమెంటు సమావేశాల్లో చర్చకు డిమాండ్ చేయాలని వైసీపీ ఎంపీలకు జగన్ సూచించారు. రాష్ట్రపతి పాలనకు డిమాండ్ చేయాలని సూచనలు చేశారు.రాష్ట్రంలోని శాంతి భద్రతలపై చర్చించేందుకు రాష్ట్రపతి ద్రౌపది ముర్ము, ప్రధాని మోదీ, కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్‌షా అపాయింట్‌మెంట్లు కోరానని జగన్ తెలిపారు. ఈ నెల 24న ధర్నా చేసే రోజే వారిని కలిసేలా ఏర్పాట్లు చేయాలని ఎంపీలకు సూచించారు. ధర్నాకు కలిసొచ్చే పార్టీలను పిలవాలన్నారు. మన పోరాటంతో రాష్ట్ర ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావాలని సూచించారు. రాష్ట్రంలో జరుగుతున్న ఘటనలు కూటమి ప్రభుత్వంపై ప్రజల్లో మరింత ఆగ్రహానికి దారితీస్తున్నాయని జగన్ ఆవేదన వ్యక్తం చేశారు.చంద్రబాబుకు గట్టిగా హెచ్చరికలు పంపించాలని అన్నారు. పోరాటం చేయకపోతే దారుణాలకు అడ్డుకట్టపడదని తెలిపారు. రాష్ట్రంలోని హింసాత్మక పరిస్థితులపై అసెంబ్లీ సమావేశాల్లోనూ నిరసన తెలుపుతామని చెప్పారు. కార్యకర్తలను కాపాడుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందని అన్నారు. పోరాటాలు చేయకపోతే ఈ దారుణాలకు అడ్డుకట్ట పడదని అన్నారు.

# 25న తెలంగాణ బడ్జెట్..

### ఉన్నతాధికారులతో సీఎస్ సమీక్ష

హైదరాబాద్ : ఈ నెల 23 నుంచి ప్రారంభం కానున్న బడ్జెట్ సమావేశాలకు సంబంధించి ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి ఉన్నతాధికారులతో సమావేశం నిర్వహించారు. శాసనసభ్యులు లేవనెత్తే అన్ని ప్రశ్నలకు త్వరితగతిన పూర్తి సమాచరంతో సమాధానాలు పంపాలని ఆమె అధికారులను ఆదేశించారు. బడ్జెట్ సెషన్‌లో సమన్వయ లోపం గ్యాప్ లేకుండా చూసేందుకు సీనియర్ అధికారులు తప్పనిసరిగా హాజరు కావాలని సీఎస్ ఆదేశించారు.రాష్ట్ర వార్షిక బడ్జెట్‌ను ఈ నెల 25న ప్రవేశపెట్టనున్నట్లు ఆర్థిక శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి కే రామకృష్ణారావు తెలిపారు. తదుపరి రోజుల్లో వివిధ శాఖల డిమాండ్లపై చర్చ జరగనుంది. నోట్ ఆన్ డిమాండ్ రూపొందించి బడ్జెట్‌ను సిద్ధంగా ఉంచాలన్నారు. ఈ సమావేశంలో ఆర్థిక శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి కే రామకృష్ణారావు, ముఖ్య కార్యదర్శులు సందీప్‌కుమార్ సుల్తానియా, నవీన్ మిట్టల్, శైలజా రామయ్యర్,



కార్యదర్శులు రఘునందన్‌రావు, బుద్ధ ప్రకాష్ జ్యోతి, వి కరుణ, లోకేష్ కుమార్, సిఐపిఆర్ హనుమంతరావు, ఇతర అధికారులు పాల్గొన్నారు. నెల 23న ఉదయం 11 గంటలకు శాసనసభ ప్రారంభం కానుంది. సభ ప్రారంభమైన వెంటనే ఉభయసభలను ఉద్దేశించి గవర్నర్ సీపీ రాధాకృష్ణన్ ప్రసంగం చేయనున్నారు. ఇక మండలి సమావేశాలు 24వ తేదీన ప్రారంభం కానున్నాయి. ఇందుకు సంబంధించి అసెంబ్లీ సెక్రటరీ ప్రకటన విడుదల చేశారు.

# సంపాదకీయం

ఆదివారం 21-07-2024

## మూడోతరం నేతలు.....

తమిళనాడులో దివంగత నేత ఎం కరుణానిధి ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు తన అనంతరం వారసుడు ఎవరు అన్నదీ పెద్ద ఎత్తున చర్చ నడిచింది. చర్చ అనడం కన్నా అదో పెద్ద వివాదం అని చెప్పొచ్చు..! అప్పటికే డీఎంకే యువజన విభాగం అధ్యక్షుడిగా ఉన్న స్టాలిన్, తన వారసుడు అంటూ కరుణానిధి స్వయంగా ప్రకటించారు. పెద్ద కుమారుడైన అలగిరి కరుణానిధి వారసత్వం కోసం తీవ్రంగా ప్రయత్నించినా ఫలితం లేకపోయింది. కరుణానిధి సీఎంగా ఉన్నప్పుడే వారసుడిగా తన అనంతరం ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఉండేందుకు వ్యూహాత్మకంగా 2009 లోక్‌సభ ఎన్నికల అనంతరం డిప్యూటీ సీఎంగా స్టాలిన్‌ను ఎంపిక చేశారు. కరుణానిధి ఆరోగ్యం కూడా పూర్తిగా సహకరించకపోవడం అటు పార్టీ ఇటు ప్రభుత్వం రెండు విధాలుగా చేదోడు వాదోడుగా ఉంటాడన్న వ్యూహంతో ఆ రోజు కరుణానిధి ఆ నిర్ణయం తీసుకున్నారు. కరుణానిధి మరణానంతరం స్టాలిన్‌కు పార్టీ పగ్గాలు చేజిక్కించుకునేందుకు సీఎం అయ్యేందుకు ఆ రోజు కరుణానిధి నిర్ణయం ఎంతగానో దోహదపడింది. ప్రస్తుతం స్టాలిన్ కూడా అదే ఆలోచనతో తన కుమారుడు ఉదయినిధి స్టాలిన్‌కు వారసత్వం అందాలన్న వ్యూహంతో ముందుకు వెళుతున్నట్టు తెలుస్తోంది. ఇప్పటికే ఉదయనిధికి మంత్రివర్గంలో చోటు కల్పించిన స్టాలిన్, ఏకంగా డిప్యూటీ సీఎం చేయాలని నిర్ణయం తీసుకున్నట్టు తెలుస్తోంది. ప్రస్తుతం ఉదయనిధి స్టాలిన్ రాష్ట్ర యువజన సంక్షేమం, క్రీడాభివృద్ధి శాఖ మంత్రిగా ఉన్నారు. ప్రస్తుతం సీఎంగా ఉన్న స్టాలిన్ ఆరోగ్యపరంగా కూడా చిన్న చిన్న సమస్యలు ఎదుర్కొంటున్నారు. ప్రభుత్వంలో కీలకంగా వ్యవహరించాలంటే మంత్రిగా కంటే ఉపముఖ్యమంత్రిగా ఉండడం మంచిదన్న ఆలోచనతో స్టాలిన్ ఈ నిర్ణయం తీసుకున్నట్టు తెలుస్తోందిఅలాగే 2026 లో జరగనున్న అసెంబ్లీ ఎన్నికలు కూడా డీఎంకేకు ప్రతిష్టాత్మకం రానున్నాయి. తమిళనాడులో డీఎంకే ఏఐడీఎంకే ప్రధాన పార్టీలుగా ఉండగా వచ్చే ఎన్నికల్లో ప్రముఖ నటుడు విజయ్ స్థాపించిన పార్టీ కూడా బరిలో ఉండబోతోంది. దాంతో పార్టీ మళ్లీ అధికారంలోకి రావాలంటే స్టాలిన్ తోపాటు తన అనుకున్న ముఖ్యమైన వారు పార్టీ బాధ్యతలను షేర్ చేసుకోవాల్సిన అవసరం ఉంది. 2009లో లోక్‌సభ ఎన్నికలు పూర్తైన వెంటనే అప్పట్లో ఎమ్‌కే స్టాలిన్ డిప్యూటీ సీఎం అయ్యారు. ఆ తరవాత సీఎం అయ్యారు. ఇదే సెంటిమెంట్‌ని ఫాలో అవుతూ ఇప్పుడు ఉదయనిధి స్టాలిన్‌ని డిప్యుటీ సీఎం కుర్చీలో కూర్చోబెట్టనున్నారు. చెపాక్ తిరువల్లికెని నియోజకవర్గం నుంచి ఓంగా గెలుపొందిన ఉదయనిధి స్టాలిన్ 2022 డిసెంబర్‌లో కేబినెట్ మంత్రిగా ప్రమాణ స్వీకారం చేశారు. నిజానికి ఇప్పటికే ఆయనకు ఈ పదవి దక్కాల్సింది. కానీ కొన్ని వివాదాస్పద వ్యాఖ్యలు చేయడం వల్ల పొలిటికల్‌గా కాస్త ఇబ్బందులు ఎదురయ్యాయి. అలాంటి సమయంలో పదవి ఇస్తే తప్పుడు సంకేతాలు వెళ్తాయన్న ఉద్దేశంతో హైకమాండ్ ఆ నిర్ణయాన్ని వాయిదా వేసింది. ఇప్పుడు అంతా క్లియర్ కావడం వల్ల ఉప ముఖ్యమంత్రిని చేయాలని పట్టుదలతో ఉన్నారు ఎమ్‌కే స్టాలిన్. ఈ ఏడాది జనవరిలో ఉదయ నిధి స్టాలిన్ పెద్ద వివాదంలో ఇరుక్కున్నారు. సనాతన ధర్మంపై వివాదాస్పద వ్యాఖ్యలు చేశారు. సనాతన ధర్మం డెంగీ, మలేరియా లాంటిదని అలాంటి వ్యాధుల్ని అంతం చేయాలని నోరు జారారు. కులం పేరుతో వివక్ష ఎందుకని ప్రశ్నిస్తూ ఇలాంటి వివాదాస్పద వ్యాఖ్యలు చేశారు. ఈ కామెంట్స్ సంచలనం సృష్టించాయి. ఈ వివాదం కోర్టుల వరకూ వెళ్లింది. ఉదయనిధి స్టాలిన్‌ని కోర్టులు మందలించాయి కూడా. సుప్రీంకోర్టు కూడా కలగజేసుకోవాల్సి వచ్చింది. ఇదంతా సద్దుమణిగింది అనుకునేలోగా ప్రభుత్వానికి మరో షాక్ తగిలింది. కల్లకురిచ్చి జిల్లాలో కల్తీ మద్యం కలకలం రేపింది. కల్తీ మద్యం సేవించి దాదాపు 65 మంది ప్రాణాలు కోల్పోయారు. లోక్‌సభ ఎన్నికల ఫలితాలు వచ్చిన వెంటనే ఈ ఘటన జరగడం ప్రభుత్వానికి సవాల్ విసిరింది. అప్పటికప్పుడు ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకున్నప్పటికీ రావాల్సిన చెడ్డ పేరు వచ్చింది. అయితే...ఉదయనిధి స్టాలిన్‌ని డిప్యూటీ సీఎం చేసే విషయంలో ఎమ్‌కే స్టాలిన్‌దే తుది నిర్ణయమని పార్టీలోని కీలక నేతలు స్పష్టం చేశారు. మోదీ ప్రభుత్వాన్ని టార్గెట్ చేస్తూ నిత్యం విమర్శలు గుప్పిస్తుంటారు ఉదయనిధి స్టాలిన్. లోక్‌సభ ఎన్నికల్లో గట్టిగా ప్రచారం చేశారు. పార్టీ మెజార్టీ సీట్లు గెలుచుకోవడంలో కీలక పాత్ర పోషించారు. మదురైలో ఎయిమ్స్ ప్రాజెక్ట్ ఇస్తామని చెప్పి కేంద్రం మోసం చేసిందంటూ చేసిన ప్రచారం బాగానే కలిసొచ్చింది. ప్రస్తుతానికి పార్టీని ముందుండి నడిపించే సత్తా ఉదయనిధికి ఉందని సీఎం భావిస్తున్నారుఅందుకోసమే వీలైనంత త్వరగా డిప్యూటీ సీఎం చేయడం, ఇటు పార్టీకి ప్రభుత్వంలో అభివృద్ధి కార్యక్రమాలకు సులువుగా ఉంటుందని స్టాలిన్ యోచిస్తున్నట్టు తెలుస్తోంది. మరోవైపు గతంలో తండ్రి కరుణానిధి సీఎంగా ఉన్నప్పుడే డిప్యూటీ సీఎం అయ్యాక పార్టీలో స్టాలిన్ మంచి పట్టు సాధించగలిగారు. ఇప్పుడు తన కుమారుడు ఉదయినిధి స్టాలిన్‌కు కూడా అదే ఫార్ములా ఉపయోగపడుతుందని గట్టిగా భావిస్తూ ఈ నిర్ణయం తీసుకున్నట్టు తెలుస్తోంది. అయితే ఈ విషయం అధికారికంగా ప్రకటన రానప్పటికీ డీఎంకేలో కీలక నేతల ద్వారా అందిన సమాచారం మేరకు వీలైనంత త్వరగా స్టాలిన్ తన నిర్ణయాన్ని అమలు చేయనున్నట్టు తెలుస్తోంది.

## ప్రత్యేక హోదాను ఆంధ్రుల హక్కు...




విభారే న్యూస్ డోన్ మా ప్రతినిధి:-జూలై 20 విభజన సందర్భంగా ఆంధ్రుల హక్కు అయినటువంటి ప్రత్యేక హోదాను, రాయలసీమ ఉత్తరాంధ్రలకు ప్రత్యేక ప్యాకేజీ విభజన హామీలను ఎన్డీఏ ప్రభుత్వంలో కీలకంగా వ్యవహరిస్తున్న రాష్ట్రం ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు సాధించాలని లేకపోతే ఆంధ్ర రాష్ట్ర ప్రజలను మోసం చేసిన వారు అవుతారని సిపియం పట్టణ మండల కార్యదర్శిలు నక్కి శ్రీకాంత్, కోయిలకొండ నాగరాజు అన్నారు శనివారం నంద్యాల పట్టణంలో జరుగుతున్న సిపిఎం పార్టీ జిల్లా స్థాయి విస్తృత సమావేశానికి డోన్ నుండి బయలుదేరడం జరిగింది ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎన్నికలకు ముందు రాష్ట్రంలో టిడిపి కూటమి ప్రభుత్వం అధికారంలోకి వస్తే ఆంధ్ర ప్రజల కోరిక అయినా ప్రత్యేక హోదాను తీసుకువస్తామని హామీ ఇచ్చిన చంద్రబాబును నమ్మి ఆంధ్ర ప్రజలు కనివిని ఎరుగని ఇప్పుడు లేని విధంగా టిడిపి కూటమికి 164 శాసనసభ 21 లోక్ సభ సభ్యులను గెలిపించిన ఆంధ్ర ప్రజలు దేశంలో మూడోసారి ఏర్పడిన ఎన్డీఏ ప్రభుత్వానికి ఆంధ్రప్రదేశ్ లోక్ సభ సభ్యులు వెన్నెముకగా నిలబడడంతోనే మోడీ ప్రభుత్వం మూడోసారి ఏర్పడిందని కనుక ఆంధ్ర ప్రదేశ్ ప్రజల హక్కు అయినా ప్రత్యేక హోదా రాయలసీమ ఉత్తరాంధ్ర ప్రాంతాలకు ప్రత్యేక ప్యాకేజీ విభజన హక్కులను చంద్రబాబు తీసుకురావాలని అలా కాకుండా మొండి వైఖరి వ్యవహరిస్తే ప్రజలు తగిన గుణపాఠం చెబుతారని వారు హెచ్చరించారు రాష్ట్ర ఎన్నికలకు ముందు ఆరు గ్యారెంటీ ల పేరుతో అధికారంలోకి వచ్చిన చంద్రబాబు రైతులకు, మహిళలకు,వ్యవసాయ కూలీలకు,విద్యార్థులకు, యువకులకు,పేద మధ్య తరగతి ప్రజలకు ఇచ్చిన హామీలను అమలుపరిచే విధంగా వ్యవహరించాలి అధికారం చేపట్టి నెల రోజులు దాటిన గత ప్రభుత్వంపై శ్వేత పత్రాల పేరుతో ఆలయాపన చేయడం చాలా దుర్మార్గమని కక్ష సాధింపు చర్యలు మానుకొని ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేసేందుకు పూనుకోవాలని అలా కానీ ఎడల ప్రజలను చైతన్యవంతుల్ని చేసి ప్రజా ఉద్యమాలకు సిపిఎం పార్టీ ఉద్యమ ప్రణాళికకు జిల్లాస్థాయి విస్తృత సమావేశం పునాది వేయబోతుందని వారు తెలిపారు .ఈ కార్యక్రమంలో సిపిఎం పట్టణ మండల నాయకులు నక్కిహరి, చిన్న రహిమాన్,శివరాం, సుధాకర్, యేసు రత్నం, మధు సూదన్, రామాంజ నేయు లు, రామలింగం,మహేంద్ర తదితరులు పాల్గొన్నారు.


## గత పాలకుల నిర్లక్ష్యం వల్లే ఈ దుస్థితి


### టిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్



విభారె న్యూస్ నంద్యాల మా ప్రతినిధి జూలై 20 – గత పాలకుల నిర్లక్ష్యం వల్ల సలీం నగర్ చాలా తీవ్రంగా నష్టపోయిందని చుక్క వర్షం కురవక పోయిన సలీం నగర్ ఇళ్లల్లోకి మురికి నీరు ప్రవహిస్తుండటంతో ప్రజలు తరుచూ రోగాల బారిన పడుతున్నారని నంద్యాల టిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్ ఆవేదన వ్యక్తం చేశారు. శనివారం నంద్యాల పట్టణం 35వ వార్డు సలీం నగర్ ప్రియాంక నగర్ నందు వార్డు పర్యటనలో చేపట్టడంతో వార్డు నాయకులు ప్రజలు ఘనంగా స్వాగతం పలికారు . అనంతరం ఎన్ఎండి ఫిరోజ్ గారు మున్సిపల్ డీఈ జయ భారత్ రెడ్డి సచివాలయ సిబ్బందితో కలిసి వార్డు మొత్తం కలియ తిరిగి ప్రజల నుండి నేరుగా సమస్యలు తెలుసుకున్నారు. ఎన్ఎండి ఫిరోజ్ మాట్లాడుతూ సలీం నగర్ వార్డులో కుప్పలు తెప్పలుగా చెత్త పేరుకుపోయిందని, కాలువలు సీల్ట్ తో నిండిపోయి మురికి నీరు రోడ్ల పై ప్రవహిస్తుందని, వార్డులో ఖాళీ స్థలాల్లో చెత్త పేరుకుపోయి కంప చెట్లు పెరిగిపోయి అక్కడ మురికి నీరు నిల్వ ఉండటంతో దోమలు విపరీతంగా పెరిగిపోయి ప్రజలు డెంగీ మలేరియా వ్యాధుల బారిన పడుతున్నారన్నారు . వార్డులో వీధి దీపాలు లేకపోవడంతో ప్రజలు రాత్రుళ్ళు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని . అదే విధంగా పద్మావతినగర్ రోడ్డు పై స్పీడ్ బ్రేకర్లు లేకపోవడంతో బైకు మీద ప్రయాణిస్తున్న వారు క్రింద పడిపోతున్నారని ప్రజలు ఎన్ఎండి ఫిరోజ్ గారికి దృష్టికి తీసుకువచ్చారు .ఈ సమస్యలన్నిటిని ప్రశాంతంగా విని ఎన్ఎండి ఫిరోజ్ గారు సానుకూలంగా స్పందించి మున్సిపల్ అధికారుల దృష్టికి తీసుకోని వచ్చి తప్పక పరిష్కరిస్తామని హామీనిచ్చారు. ఈ కార్యక్రమంలో 35వ వార్డు సలీం నగర్ టిడిపి ఇన్చార్జ్ షేక్ నూర్ భాషా , షేక్ సర్దార్ బాషా , రఫీ , అక్బర్ , బాడీ బిల్డర్ నూర్ , ఫారుక్ , మా భాష , ఖదీర్ బాయ్ తదితరులు పాల్గొన్నారు

## ఎన్ ఎస్ యు ఐ ఆధ్వర్యంలో కలెక్టరేట్ ముట్టడి కి సిద్ధం...






విభారే న్యూస్ డోన్ మా ప్రతిని:-జూలై 20 డోన్ భాష్యం ఇంగ్లీష్ మీడియం స్కూల్ పై జిల్లా విద్యాధికారుల పై ,జిల్లా అగ్నిమాపక అధికారుల నిర్లక్ష్యంగా వహించడంపై ఎన్ ఎస్ యు ఐ రాష్ట్ర అధ్యక్షులు నాగ మధు యాదవ్, నంద్యాల జిల్లా అధ్యక్షులు శ్రీనివాస్ మంగళవారం కలెక్టరేట్ ముట్టడికి పిలుపునివ్వడం జరిగింది. ఈ ముట్టడిని జయప్రదం చేయాలని ఎన్ ఎస్ యు ఐ జిల్లా కమిటీ సభ్యులు శనివారం డోన్ లోని ఎన్ ఎస్ యు ఐ కార్యాలయంలో జిల్లా ఉపాధ్యక్షులు తెలుగు విజయ్ కుమార్ అధ్యక్షతన, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ధోని రాజు పిలుపు ఇచ్చారు. ఈ కార్యక్రమానికి విద్యార్థి సంఘ నాయకులు, విద్యార్థులు, విద్యార్థులు తల్లిదండ్రులు పెద్ద ఎత్తున రావాలని వారు కోరారు. అనంతరం వారు మాట్లాడుతూ డోన్ లోని భాష్యం ఇంగ్లీష్ మీడియం స్కూల్ నిర్మాణ పనులు పూర్తి కాకముందే నిర్మాణ దశలో ఉన్నటువంటి బిల్డింగ్ కు జిల్లా అగ్నిమాపక అధికారులు మరియు జిల్లా విద్యాధికారులు స్కూల్ కు ఏ విధంగా పర్మిషన్లు ఇచ్చారో తమకు అర్థం కావడం లేదని. అయితే ఫైర్ సర్టిఫికెట్ కు సంబంధించి సర్టిఫికెట్ లో నమోదు చేసిన విధంగా బిల్డింగ్ కు పదివేల లీటర్ల నీళ్ల ట్యాంకు ఉండవలసి ఉండగా, కేవలం రెండు ట్యాంకులను పెట్టి అది కూడా ఫైర్ కు సంబంధించిన పైపుకు కనెక్షన్ ఇవ్వకుండా ఉన్న జిల్లా అగ్నిమాపక అధికారులు వారికి ఏ విధంగా ఫైర్ సర్టిఫికెట్ను జారీ చేశారు తమకు అర్థం కావడం లేదని, అలాగే బిల్లింగ్ పూర్తి నిర్మాణ పనులు కాకముందే ఎటువంటి ప్రభుత్వ పూర్తి అనుమతులు లేకుండానే జిల్లా విద్యాధికారులు వారికి ఏ విధంగా పాఠశాలలను నడుపుకోవటానికి అనుమతులు ఇచ్చారు జిల్లా అధికారులు వివరణ ఇవ్వాలని, డోన్ లో ఉన్నటువంటి మండల విద్య అధికారులు ఆ స్కూల్కు ఎటువంటి అనుమతులు లేకుండా నడుపుతున్నారని సీజ్ చేసిన, పట్టించుకోకుండా భాష్యం ఇంగ్లీష్ మీడియం స్కూల్ వారు తరగతులను నిర్వహిస్తున్న వారికి మరి జిల్లా అధికారులు ఏ విధంగా పర్మిషన్లు ఇస్తారని వారు ప్రశ్నించారు. అయితే వీటిపై సంబంధిత అధికారులకు ఫిర్యాదు ఇచ్చినప్పటికీ ఎటువంటి చర్య తీసుకుపోవడం వల్ల ఎన్ ఎస్ యు ఐ ఆధ్వర్యంలో కలెక్టరేట్ ఎదుట ఆందోళనలకు తాము సిద్ధమయ్యామని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎన్ ఎస్ యు ఐ నాయకులు షేక్ షాహిదా, మధు, కార్తీక్, హర్ష, నవీన్ తదితర విద్యార్థులు పాల్గొన్నారు...

## చర్చలు విఫలం సమ్మెకు సమాయాత్తం...

విభారే న్యూస్ డోన్ మా ప్రతినిధి:-జూలై 20 లారీ డ్రైవర్లు క్లీనర్ల జీత భత్యాలపై కర్నూలు లోని ఉప కార్మిక కమిషనర్ వెంకటేశ్వర్లు సమక్షంలో వారి కార్యాలయంలో లారీ యజమానుల యూనియన్ నాయకులకు లారీ డ్రైవర్స్ యూనియన్ నాయకులకు మధ్య శనివారం జరిగిన జాయింట్ మీటింగ్ నందు ఏకాభిప్రాయం కుదరక చర్చలు విఫలం అయినందున సమ్మెకు సమయాత్తం అవుతున్నామని డోన్ మోటార్ వర్కర్స్ యూనియన్ అధ్యక్ష కార్యదర్శులు ఏవి.భాస్కర్ రెడ్డి,టి.శివరాం అన్నారు. జాయింట్ మీటింగ్ నందు ఆల్ ఇండియా రోడ్ ట్రాన్స్పోర్ట్ వర్కర్స్ ఫెడరేషన్ కర్నూలు జిల్లా ప్రధాన కార్యదర్శి ప్రభాకర్,డోన్ మోటార్ వర్కర్స్ యూనియన్ నాయకులు వెంకటేశ్వర్లు,చంద్రశేఖర్ రెడ్డి,భోగేశ్వర్ రెడ్డి,వెంకటరాముడు,తిమ్మయ్య,ఎర్రన్న,రాము తదితరులు పాల్గొన్నారు.

## ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలు

### పొంగిపోర్లుతున్న వాగులు వంకలు

### సింగరేణి బొగ్గు గనుల్లో బొగ్గు ఉత్పత్తికి అంతరాయం




భద్రాద్రి కొత్తగూడెంజూలై 20 (న్యూస్ పల్స్) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా,పినపాక నియోజకవర్గం లో గత నాలుగు రోజులుగా ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలకి పినపాక,కరకగూడెం,మణుగూరు,అశ్వాపురం మండలాల్లోని వాగులు వంకలు చెరువులు పొంగిపొర్లుతున్నాయి. గ్రామీణ ప్రాంతాల్లో రహదారులను చిత్తడిగా మారడంతో ప్రజలు ఇండ్లకే పరమైతమైన్నారు. మణుగూరు సింగరేణి ఉపరితల బొగ్గు గనులలో 70 ఓఓ మిల్లీమీటర్ల వర్షపాతం నమోదు అయింది ఉపరితల గనులలో వర్షపు నీరు చేరడంతో బొగ్గు రవాణాకు , ఉత్పత్తికి ( ఓబి) మట్టి పనులకు అంతరాయం కలిగింది 36 వేల టన్నుల బొగ్గు ఉత్పత్తికి,2 లక్షల 90 వేల క్యూబిక్ మీటర్ల ( ఓబి) మట్టి వెలికితీత పనులకు ఆటంకం ఏర్పడింది, గత నాలుగు రోజుల వర్ష ప్రభావంతో సింగరేణి ఉపరితల బొగ్గు గనులు ఓసి2 ఓసి4 మణుగూరు ఓసి లో 85 వేల టన్నుల బొగ్గు ఉత్పత్తికి 11 లక్షల 60 వేల క్యూబిక్ మీటర్ల (ఓబి) మట్టి వెలికితి పన్నులకు తీవ్ర అంతరాయం ఏర్పడింది. అశ్వాపురం మండలంలో ఇసుక వాగు,కరకగూడెం మండలంలో పెద్దవాగు మణుగూరు మండలంలో కోడిపుంజుల వాగులు పొంగిపొర్లుతున్నాయి. వాగులు వంకలు చెరువులు పొంగిపొరడంతో ఎలాంటి ప్రమాదం జరగకుండా అధికారులు భద్రత ఏర్పాట్లు చేశారు. చెరువులు అలుగులు పోయడంతో రైతులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. రైతులు ఆనందం వ్యక్తం చేస్తూ ముమ్మరంగా వరి నాట్లు వేస్తున్నారు.

## ప్రభుత్వ ఆసుపత్రినుంచి బాలుడు కిడ్నాప్

నిజామాబాద్ జూలై 20 (న్యూస్ పల్స్) నిజామాబాద్ జిల్లా ప్రభుత్వ జనరల్ ఆస్పత్రిలో మూడేళ్ల బాలుడు కిడ్నాప్ అయ్యాడు. మాక్లూర్ మండలం మానిక్ భండార్కు చెందిన ఓ వ్యక్తి తన భార్యను డెలివరీ కోసం జిల్లా ఆస్పత్రికి తీసుకొచ్చారు. రాత్రి సమయంలో తన మూడేళ్ల బాలుడితో కలిసి ఆస్పత్రిలోని కారిడార్లో పడుకున్నారు. తండ్రి గాఢ నిద్రలో ఉండగా గుర్తు తెలియని వ్యక్తులు తండ్రి పక్కలో నిద్రిస్తున్న బాలుడిని ఎత్తుకెళ్లారు. కాసేపటికి నిద్రలేచిన బాలుడి తండ్రి తన పక్కలో పడుకున్న కొడుకు కనిపించక పోయేసరికి ఆందోళనకు గురై ఆస్పత్రి అంతా వెతికాడు. ఎక్కడా కనిపించక పోవడంతో తన కొడుకు కిడ్నాప్కు గురైనట్లు గ్రహించి ఆస్పత్రిలో డ్యూటీలో ఉన్న పోలీసు సిబ్బందికి విషయాన్ని తెలిపారు. ఒకటో టౌన్ పోలీసులు వెంటనే రంగంలోకి దిగి విచారణ ప్రారంభించారు. ఆస్పత్రిలోని సీసీ టీవీ దృశ్యాలను పరిశీలించారు. ఇద్దరు వ్యక్తులు కలిసి బాలుడిని ఎత్తుకెళ్లినట్లు ప్రాథమికంగా తెలుసుకున్న పోలీసులు బాలుడిని ఎటువైపు తీసుకెళ్ళారనే విషయాన్ని తెలుసుకోడానికి ఆస్పతి పరిసరాల్లో, బస్టాండు, నగరంలోని ఇతర ప్రాంతాల్లోని సీసీ టీవీ ఫుటేజీని పరిశీలిస్తున్నారు.

## తిరుమలలో భక్తులకు మెరుగైన సేవలందించేందుకు చర్యలు : టీటీడీ ఈవో

తిరుమల : తిరుమల లో వేంకటేశ్వరస్వామిని దర్శించుకునేందుకు వచ్చే భక్తులందరికీ మెరుగైన సేవలు అందించేందుకు అన్ని చర్యలు తీసుకుంటున్నామని టీటీడీ ఈవో శ్యామలారావు తెలిపారు. ముఖ్యమంత్రి చంద్రబాబు సూచనల మేరకు ప్రక్షాళన చర్యలు తీసుకుంటున్నామని శనివారం మీడియా సమావేశంలో వెల్లడించారు. ఈవోగా బాధ్యతలు చేపట్టిన తరువాత నెలరోజుల్లో టీటీడీలోని అన్ని విభాగాలను తనిఖీ చేసి లోపాలను గుర్తించినట్లు తెలిపారు. ఆన్‌లైన్ టిక్కెట్ల జారీ వ్యవస్థలో కూడా చాలా లోపాలు గుర్తించామన్నారు. త్వరలోనే ఆన్‌లైన్ టికెటింగ్ వ్యవస్థలో పూర్తి పారదర్శకత ఉండేలా మార్పులు చేస్తామన్నారు. భక్తుల సమస్యలను మానిటరింగ్ చేసేందుకు ఓ వ్యవస్థ లేకపోవడాన్ని గుర్తించామని వివరించారు. క్యూ లైన్ల పర్యవేక్షణకు ప్రత్యేకంగా ఓ అధికారిని నియమించానన్నారు. నిపుణుల సూచనలతో అన్నప్రసాదాల నాణ్యతను కూడా పెంచామని పేర్కొన్నారు. అన్నప్రసాద సముదాయంలో నిత్యం రెండు లక్షల మంది భక్తులకు అన్నప్రసాద వితరణ చేస్తున్నామని చెప్పారు. నెయ్యిలో నాణ్యత లేకపోవడం వల్లే లడ్డూ నాణ్యత తగ్గిందని గుర్తించామని తెలిపారు.



# షాకిస్తున్న టమాటాలు



విజయనగరం, జూలై 20, రాష్ట్ర వ్యాప్తంగా గత నెలరోజులుగా టమాటా ధరలు మండిపోతున్నాయి. అంతకు ముందు దాకా వందకు ఐదారు కిలోలంటూ వ్యాపారులు వెంటపడి మరీ అంటగట్టారు. కొన్ని ప్రాంతాలలో గిట్టుబాటు ధర రాక టమాటా రైతులు మార్కెట్ ఛార్జీలు కూడా తమకు గిట్టుబాటు కావడం లేదని రోడ్డుపైనే పంటంతా పారబోసి తమ నిరసన వ్యక్తంచేసిన వార్తలు చూశాము. ఈ సారి మాత్రం రెండు తెలుగు రాష్ట్రాలలో టమాటా ధరలు సామాన్యులకు అందుబాటులోకి లేని స్థాయికి చేరుకున్నాయి. ఎన్నడూ లేని విధంగా ఈ సారి తెలుగురాష్ట్రాలలో అధిక ఉష్ణోగ్రతలు రికార్డు స్థాయిలో నమోదయ్యాయి. తర్వాత సకాలంలో వర్షాలు సైతం కురవకపోవడంతో టమాటా దిగుబడి భారీ స్థాయిలో పడిపోయింది. ఇప్పటికే ఒక్కో ప్రాంతంలో ఒక్కో విధంగా అమ్మకాలు కొనసాగిస్తున్నారు టమాటా విక్రయదారులు. యావరేజ్ న రూ. 50 నుంచి 60 రూపాయల దాకా అమ్మకాలు ఉంటున్నాయి. అయితే అనూహ్యంగా విశాఖపట్నం మార్కెట్ లో టమాటా ధరలు వ్యాపారులు కేజీ రూ. 100కి పెంచేశారు. టమాటా దిగుబడి తగ్గిపోవడంతో తప్పనిసరిగా రేటు పెంచాల్సి వచ్చిందని వ్యాపారులు చెబుతున్నారు. ఈ విషయంలో రైతులు మాత్రం చాలా హ్యాపీగా ఉన్నారు. గత ఏడాది గిట్టుబాటు ధర లభించక నానా అవస్థలు పడ్డామని.. ఈ ఏడాది ఆ నష్టాన్ని కూడా రికవరీ చేసే విధంగా టమాటా ధరలు పెరగడంపై హర్షం వ్యక్తం చేస్తున్నారు. సామాన్యులు మాత్రం కేవలం ఒక్క వంద రూపాయలే టమాటా పై పెడితే మిగిలిన కూరగాయలను కొనుగోలు చేసేదెలా అని ఆందోళన పడుతున్నారు. తాము మధ్యతరగతి కుటుంబానికి చెందినవారమని ప్రతినిత్యం ఉల్లిపాయలు, టమాటాలు తమ వంటలలో చేరుస్తామని.. కేవలం కూరగాయలతో వంటలు చేసుకోవాలంటే తలకు మించి భారమవుతుందని.. దానికి టమాటాలు చేర్చడం ద్వారా కలిసి వస్తుందని అంటున్నారు. అసలే నిత్యావసరాలు పెరిగిపోయాయని బాధపడుతుంటే ఇప్పుడు కామన్ మ్యాన్ ఇష్టపడి తినే టమాటా రేటు కూడా పెరిగిపోతే ఏం తినాలి తాము అని అడుగుతున్నారు॥ రేటు అధికంగా అమ్ముకుంటున్నారని ఫిర్యాదులు వస్తున్నాయి. కూరగాయల హోల్ సేల్ మార్కెట్ కు కూడా టమాటాలు తక్కువ సంఖ్యలో వస్తున్నాయి. మేమే కిలో 50 రూపాయలకు కొనుగోలు చేస్తున్నామని వ్యాపారవేత్తలు చెబుతున్నారు. కనీసం పదో, ఇరవయ్యో ఎక్కువగా అమ్ముకోకపోతే ఎలా అని వ్యాపారులు ఎదురు ప్రశ్నిస్తున్నారు. విశాఖలో పెరిగిన టమాటా ఎఫెక్ట్ ఇప్పుడు ఏపీ వ్యాప్తంగానే కాక పొరుగున ఉన్న తెలంగాణపైనే పడేలా ఉంది. ఇప్పటికే హైదరాబాద్ లో ఏ1 గ్రేడ్ టమాటాలు రూ. 100కి అమ్ముతున్నారు. ఇప్పవు సాధారణ రకం కూడా వందకు పెరిగేలా ఉందని కొనుగోలు దారులు గగ్గోలు పెడుతున్నారు

# ఆరోపణలు ఉన్నవారికే వీసీ పదవులు

గుంటూరు, జూలై 20 ఆంధ్రప్రదేశ్‌లో కొత్త ప్రభుత్వం ఏర్పాటై నెలరోజులు గడుస్తోంది. టీడీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే రాష్ట్రంలోని ప్రభుత్వ విశ్వవిద్యాలయాల్లో వైస్ ఛాన్సలర్లు పదవుల నుంచి తప్పుకున్నారు. ఏయూ, నాగార్జున వంటి విశ్వవిద్యాలయాల్లో ఉద్రిక్త పరిస్థితులు కూడా నెలకొన్నాయి. కొన్ని చోట్ల ఒత్తిళ్ల నడుమ వీసీలు పదవుల నుంచి తప్పుకున్నారు. ఈ క్రమంలో రాష్ట్రంలోని పలు యూనివర్శిటీలకు ఇంచార్జి వైస్‌ఛాన్సలర్లను నియమిస్తూ గురువారం ఉత్తర్వులు విడుదలయ్యాయి. రాష్ట్ర వ్యాప్తంగా 17 యూనివర్శిటీలకు ఇంచార్జి వీసీలను నియమించారు. ఈ క్రమంలొ కొన్ని నియామకాలపై రగడ మొదలైంది. వీసీలకు బాధ్యతలు అప్పగించే క్రమంలో ఆ శాఖ మంత్రిని కొందరు తప్పుదోవ పట్టించారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. ప్రధానంగా ఆంధ్రా విశ్వవిద్యాలయం, గుంటూరులోని ఆచార్య నాగార్జునా విశ్వ విద్యాలయం, రాయలసీమ వర్శిటీల్లో నియామకాలపై అభ్యంతరాలు వ్యక్తం అవుతున్నాయి. విశాఖపట్నం ఆంధ్రా విశ్వవిద్యాలయ ఇంచార్జి బాధ్యతలను శశి భూషణరావుకు అప్పగించడంపై నిరసనలు వ్యక్తం అవుతున్నాయి. ఏయూ మాజీ వీసీ ప్రసాద్ రెడ్డి ఆత్మే వర్శిటీని పాలించినట్లుగానే ఉంటుందనే ఆరోపణలు ఉన్నాయి. ఆచార్య జి. శశిభూషణరావు ఏ. యూ కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్ ప్రిన్సిపల్ గా ఉన్నారు. మాజీ వీసీ ఆచార్య పీవిజిడి. ప్రసాద్ రెడ్డికి అత్యంత సన్నిహితుడిగా గుర్తింపు పొందా?రు2014-19 మధ్యకాలంలో ప్రస్తుత స్పీకర్ అయ్యన్నపాత్రుడు అండదండలతో శశిభూషణరావు ఏయూ పాలకమండలి సభ్యుడిగా వ్యవహరించారు. తెలుగుదేశం పార్టీ అధికారంలో ఉన్నప్పుడు ప్రసాద్ రెడ్డికి వర్శిటీలో సీనియర్ ప్రొఫెసర్ గా పదోన్నతి కల్పించడంలో పాలకమండలి సమావేశాలలో కీలకంగా వ్యవహరించారనే ఆరోపణలు ఉన్నాయి. అర్హతలు లేకపోయినా సీనియర్ ప్రొఫెసర్ పదోన్నతులు దక్కడంలో కీలకంగా వ్యవహరించారనే ఆరోపణలు ఎదుర్కొన్నారు. వైసీపీ అధికారంలోకి వచ్చిన తర్వాత ఏయూ వీసీగా ప్రసాదరెడ్డి ఏకపక్షంగా వ్యవహరించినా శశిభూషణరావు ఏనాడు వాటిని ఖండించలేదని అధ్యాపకులు చెబుతున్నారు. ఏయూ ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ గా, ఇంజనీరింగ్ కాలేజీలోప్రసాద్ రెడ్డి చర్యలను సమర్థించారని అధ్యాపకులు ఆరోపిస్తున్నారు. తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత కూడా వారికే బాధ్యతలు అప్పగించడాన్ని అధ్యాపకులు తప్పు పడుతున్నారు. ఏయూలో చేసిన నియామకాలపై మానవవనరుల శాఖ మంత్రికి ఫిర్యాదు చేసేందుకు సిద్ధమయ్యారు. ఆచార్య నాగార్జునలో మరో

## విద్యాశాఖలో ఏం జరుగుతోంది

వివాదం? ఆచార్య నాగార్జున యూనివర్సిటీ ఇంచార్జి వీసీ నియామకం పై దుమారం రేగుతోంది. నాగార్జున యూనివర్సిటీ ఇంచార్జి వీసీగా ప్రొఫసర్ కంచర్ల గంగాధర్ 1988 నుండి కంప్యూటర్ సైన్స్ విభాగంలో అధ్యాపకుడిగా పనిచేస్తున్నారు. ప్రస్తుతం యూనివర్సిటీ సైన్స్ కాలేజీ ప్రిన్సిపాల్‌గా వ్యవహరిస్తున్నారు. యూనివర్సిటీ వ్యవహారాలపై పెద్దగా పట్టు లేదని, బోధనేతర సిబ్బందితో పాటు సహచర అధ్యాపకులకు సైతం ఆయన గురించి పెద్దగా తెలీదని అధ్యాపకులు చెబుతున్నారు. అకడమిక్ విభాగంలో యూనివర్సిటీలో ఎలాంటి గుర్తింపు లేకపోయినా బాధ్యతలు కట్టబెట్టడాన్ని తప్పు పడుతున్నారుఅధ్యాపక వృత్తిలో ఉండగానే సాఫ్ట్‌వేర్ ఉద్యోగం కోసం 4ఏళ్లు సెలవుపెట్టి వెళ్లారని చెబుతున్నారు. రెండేళ్లుగా మాజీ వీసీకి అనుకూలంగా వ్యవహరించారని , మాజీ వీసీ హయంలో జరిగిన అవినీతి అక్రమాలు వెలుగు చూసే అవకాశం ఉండదని అధ్యాపకులు, విద్యార్థి సంఘాలు ఆరోపిస్తున్నాయి. గత ఐదేళ్లలో యూనివర్శిటీకి అవసరం లేకున్నా పెద్ద ఎత్తున వైసీపీ సానుభూతి పరులకు కాంట్రాక్టు, ఔట్ సోర్సింగ్ ఉద్యోగాలను కట్టబెట్టారనే ఆరోపణలు ఉన్నాయి. రూ. 100కోట్లకు పైగా యూనివర్శిటీ నిధులు దుర్వినియోగం చేశారని, కాంట్రాక్టర్లకు దాదాపు రూ. 3కోట్లు బిల్లులు చెల్లించాల్సి ఉందని, ఈ పనులు చక్కబెట్టడం కోసమే కొందరు చక్రం తిప్పి ఇంచార్జి బాధ్యతలు దక్కేలా చేశారని ఆరోపిస్తున్నారు. మాజీ వీసీ అనుచరులకు గెస్ట్ ఫ్యాకల్టీగా అవకాశం కల్పించారని కొత్త ప్రభుత్వంలో వైసీపీ అనుకూలురికే బాధ్యతలు అప్పగించడంపై అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. రాయలసీమ యూనివర్సిటీ ఇంచార్జ్ వీసీగా ఎన్‌టికే నాయక్ ఎంపికపై ఉద్యోగులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. నాయక్‌పై విజిలెన్స్ ఎంక్వయిరీ పెండింగ్‌లో ఉంది. రాయలసీమ యూనివర్శిటీలో నిధుల దుర్వినియోగం ఆరోపణలపై ఉన్నత విద్య మండలి జరిపిన విచారణలో రూ. 1.39కోట్ల విలువైన ఓచర్లు, రూ. 7.70లక్షల విలువైన ఫర్నీచర్ మాయమైనట్టు విజిలెన్స్2016లో జరిగిన విచారణలో గుర్తించారు. దీనిపై ప్రభుత్వానికి నివేదిక అందడంతో మాజీ వీసీ జే.వీ.ప్రభాకర్, 2016లో వీసీగా ఉన్న ప్రొఫెసర్ కృష్ణనాయక్, అప్పటి రిజిస్ట్రార్ ప్రొఫెసర్ ఎన్‌టికె. నాయక్ సూపరింటెండెంట్ నారాయణప్పలపై విచారణ జరిపి దోషులెవరో నిర్ధారించాలని నాటి ప్రిన్సిపల్ సెక్రటరీ సుమిత్రా దావ్రా ఉత్తర్వులు జారీ చేశారు. ఈ ఉత్తర్వుల ఆధారంగా అభియోగాలను నమోదు చేసి సిఐడి విచారణ జరిపారు. రాయలసీమ యూనివర్శిటీలో రిజిస్ట్రార్‌గా పనిచేసిన ఎన్‌టికె నాయక్‌పై విచారణ జరిపి, ఛార్జిషీట్ నమోదు చేసేందుకు 2023 జనవరి27వ తేదీన నాటి వర్శిటీ రిజిస్ట్రార్ ప్రభుత్వానికి అనుమతిం చారు. ప్రొఫెసర్ ఎన్.టి.కె.నాయక్‌తో పాటు సూపరింటెండెంట్ ఎం.వి. నారాయణప్పలపై ఛార్జిషీట్ దాఖలు చేసేందుకు యనివర్శిటీ పాలక మండలి 2024 జనవరి 24న అమోదం తెలిపింది. దాని ఆధారం గా ఛార్జిషీట్ కు ఇంఛార్జి విసిగా నియమిస్తూ ప్రభుత్వం గురువారం ఉత్తర్వులు జారీ చేసింది . విద్యాశాఖలో ఏమి జరుగుతోంది? విద్యాశాఖలో తీసుకుంటున్న వివాదాస్పద నిర్ణయాల వెనుక ఓ అధికారి కీలకంగా వ్యవహరిస్తున్నారనే ఆరోపణలు ఉన్నాయి. రాయలసీమ జిల్లాలో అత్యంత వివాదాస్పందగా వ్యవహరించిన సదరు అధికారి కొత్త ప్రభుత్వంలో మంత్రి పేషీలో పాగా వేశారు. ఇంటెలిజెన్స్ నివేదికల్లో అతనికి ప్రతికూలంగా ఉన్నా, అవినీతి ఆరోపణలు వచ్చినా సదరు అధికారి విజయవంతంగా మంత్రి పేషీలో పాగా వేశారు. ఆ తర్వాత ప్రభుత్వం తరపున తీసుకునే కీలక నిర్ణయాల్లో తప్పుదోవ పట్టిస్తూ ప్రభుత్వాన్ని ప్రభావితం చేస్తున్నట్టు ఆరోపణలు ఉన్నాయి.

# వరద బాధితులకు కూటమి నాయకులు అండగా ఉండండి

## పెంటపాడు మండల ముంపు ప్రాంతాల పర్యటన సందర్భంగా ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్ పిలుపు

పెంటపాడు, పశ్చిమగోదావరి జిల్లా తాడేపల్లిగూడెం నియోజకవర్గంలో తుఫాను ప్రభావంతో వరద ముప్పు మరింత పెరిగే ప్రమాదం ఉందని కూటమి నాయకులంతా రోడ్లపైకి వచ్చి ప్రజలకు సాయం అందించాలని ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్ పిలుపునిచ్చారు. పెంటపాడు మండలంలో రాచర్ల, రావిపాడు, బి కొండెపాడు, మేన వల్లూరు, రామచంద్రపురం గ్రామాల్లో శనివారం ఆయన ముంపు ప్రాంతాలను పరిశీలించారు. ఆయనతో రైతులు తమ సమస్యలపై విన్నవించారు. ఈ సందర్భంగా బొలిశెట్టి శ్రీనివాస్ మాట్లాడుతూ నియోజకవర్గంలో భారీగా 20000 ఎకరాల్లో పంట నష్టం వాటిల్లిందని ఈ నష్టంపై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఇప్పటికే కలెక్టర్ కు తగిన సూచనలు చేశారన్నారు. రాబోయే రెండు రోజుల్లో వర్షం కురిచే అవకాశం ఉన్నందున ప్రజలకు ఏ సహాయం కావాల్సి వచ్చినా కూటమి నాయకులు దగ్గరుండి సహాయక చర్యల్లో పాల్గొనాలని సూచించారు. వారితోపాటు గ్రామాల్లో మండల స్థాయిలో అధికారులు చర్యలు పర్యవేక్షిస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నియోజకవర్గ ఇన్చార్జ్ వలవల బాబ్జి, బిజెపి నియోజకవర్గ కన్వీనర్ ఈతకోట తాతాజీ,. కూటమి నాయకులు , రైతులు, అధికారులు పాల్గొన్నారు.

# కొనసాగుతున్న గాలింపు

విజయవాడ, కృష్ణాజిల్లా నర్సాపురం ఎంపీడీవో అదృశ్యం కేసులో కృష్ణా జిల్లా ఎస్పీ గారి ఆధ్వర్యంలో 4 వ రోజు సెర్చ్ ఆపరేషన్ కొనసాగింది. ప్రత్యేక బృందాలతో ముమ్మర గాలింపు చర్యలు చేపట్టారు. పశ్చిమగోదావరి జిల్లా నర్సాపురం ఎంపీడీవో గా విధులు నిర్వహిస్తున్న మండల వెంకటరమణారావు గారి అదృశ్యమైన నేపథ్యంలో గాలింపు చర్యలు ముమ్మరం చేశారు. అందులో భాగంగా ఈరోజు 2 ఎన్డీఆర్ఎఫ్ ఈ బృందాలు, మూడు ఎస్డీఆర్ఎఫ్ ఈ బృందాలు కలిపి మొత్తం హనుమాన్ జంక్షన్ పెరికీడు వంతెన వరకు గన్నవరం కేసరపల్లి వరకు ప్రవహించే నది ప్రవాహం వరకు, దానితోపాటు బుడమేరు వాగు పరిధి కలిపి గాలింపు చేపట్టారు.

## తూర్పు గోదావరి జిల్లాలో ఉప్పొంగుతున్నకాలువలు

రాజమండ్రి తూర్పుగోదావరి జిల్లాలో భారీ వర్షాలతో కాలువలు ఉప్పొంగుతున్నాయి. 12 వేల హెక్టార్లలో వరి పంట ముంపు కు గురయింది. శనివారం నాడు జిల్లా వ్యాప్తంగా ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలలకు సెలవు ప్రకటించారు. ధవళేశ్వరం బ్యారేజ్ వద్ద నుంచి సముద్రంలోకి మూడు లక్షల 46 వేల క్యూసెక్కుల జలాలు విడుదలచేసారు. ఏజెన్సీలోని పలు గ్రామాలకు రాకపోకలు నిలిచిపోయాయి. రాజనగరం నియోజకవర్గం సీతానగరం మండలంలో మిర్తిపాడు బొబ్బిలంక గ్రామాల మధ్య వంతెన కొట్టుకుపోయింది. శనివారం ఉదయానికి వర్షాలు స్వల్పంగా తగ్గాయి. మరో రెండు రోజులపాటు అప్రమత్తంగా ఉండాలని అధికారి యంత్రాంగం సూచించింది

# కలకలం రేపుతున్న రాజకీయదాడులు

విజయవాడ, జూలై 20 ఆంధ్రప్రదేశ్‌లో జరుగుతున్న పరిణామాలు, హింసాత్మక ఘటనలు అధికారంలోకి వచ్చిన నెల రోజుల వ్యవధిలోనే కూటమి ప్రభుత్వ పనితీరుపై ప్రజల్లో చర్చ జరిగడానికి కారణం అవుతున్నాయి. గత నెలలో కనీవిని ఎరుగని మెజార్టీతో అసెంబ్లీలో ఎన్డీఏ కూటమి అభ్యర్థులు విజయం సాధించారు. నెల రోజుల వ్యవధిలో రాష్ట్ర వ్యాప్తంగా చెదురుమదురు ఘటనలు జరిగినా వాటిని ముఖ్యమంత్రి చంద్రబాబు, జనసేనాని పవన్ కళ్యాణ్ ఖండిస్తున్నారు. చంద్రబాబు నాయకుల్ని పదేపదే హెచ్చరిస్తున్నారు రౌడీయిజం, గుండాయిజాన్ని సహించేది లేదని, నాయకులు సంయమనం పాటించాలని కొత్త ప్రభుత్వాన్నిముందుకు తీసుకు వెళ్లేందుకు సహకరించాలని కోరుతున్నారు. పార్టీ అధినేతలు పదేపదే విజ్ఞప్తి చేస్తున్నా దాడులు, హింసాత్మక ఘటనలకు మాత్రం అడ్డు పడటం లేదు. బుధవారం రాత్రి వినుకొండలో వైసీపీ సానుభూతిపరుడైన యువకుడిని ప్రత్యర్థి దారుణంగా నరికి చంపడం తీవ్ర సంచలనం సృష్టించింది. గత నెల రోజులుగా అధికార పార్టీపై వైసీపీ చేస్తున్న ఆరోపణలకు పెద్దగా ప్రచారం లభించకపోయినా బుధవారం జరిగిన యువకుడి దారుణ హత్య అందరిని ఉలిక్కి పడేలా చేసింది. పల్నాడు జిల్లా ఎస్పీని బదిలీ చేసిన రోజుల వ్యవధిలో పల్నాడులో జరిగిన హత్య, వైసీపీకి రాజకీయంగా ఊపిరి పోసింది. నడిరోడ్డుపై జరిగిన హత్యపై పెద్ద ఎత్తున సోషల్ మీడియాలో ప్రచారం జరిగింది. గురువారం ఉదయంలోపు సోషల్ మీడియాలో పెద్ద ఎత్తున వీడియోలు వైరల్‌గా మారాయి. టీడీపీ జరుగుతున్న నష్టాన్ని గుర్తించేలోపు వినుకొండ యువకుడి హత్య ఘటన వైరల్ అయిపోయింది. టీడీపీ నేతలు హత్యకు పాల్పడిన జిలానీ తమ పార్టీకి చెందిన వాడు కాదని, ఇద్దరి మధ్య పాతకక్షలతో ఘటన జరిగిందని చెప్పుకునే ప్రయత్నం చేసినా ఉపయోగం లేకుండా పోయింది. ఏపీలో ఘోర పరాజయం తర్వాత అసెంబ్లీలో అడుగు పెట్టడానికి కూడా వైసీపీ అధ్యక్షుడు జగన్మోహన్ రెడ్డి ఆసక్తి చూపలేదు. ప్రమాణ స్వీకారం చేసిన వెంటనే అసెంబ్లీ నుంచి వెళ్లిపోయారు. ఆ తర్వాత బెంగుళూరు వెళ్లిపోయారు. అసెంబ్లీ సమావేశాలకు రాకుండా ఉండటానికే జగన్ బెంగుళూరు వెళ్లిపోయారని టీడీపీ నేతలు విమర్శించారు. వినుకొండలో రషీద్ హత్య తర్వాత జగన్ వెంటనే విజయవాడ వచ్చారు. బుధవారం రాత్రి వినుకొండలో రషీద్ అనే యువకుడిని షేక్ జిలానీ అనే మరో యువకుడు హత్య చేశాడు. వీళ్లిద్దరూ ఒకప్పుడు స్నేహితులే. వైసీపీలో ఉండేవారు. వినుకొండలో రౌడీగా చలామణీ అవుతున్న పీఎస్ ఖాన్ ముఠాలో రషీద్, జిలానీ సభ్యులుగా ఉండేవారు. తర్వాత . వీరి మధ్య ఆధిపత్యపోరు మొదలైంది. 2022 తొలి ఏకాదశి రోజున వినుకొండలో జరిగే కొండ తిరునాళ్ల సందర్భంగా ఏర్పాటు చేసిన పార్టీలో వీరి మధ్య గొడవలు మొదలయ్యాయి. ఖాన్ ఓ లాడ్జిలో నిర్వహించిన పార్టీలొ జిలానీ బీర్ బాటిళ్లతో దాడి చేయడంతో ఒక యువకుడు గాయపడ్డాడు. ఈ ఘటనలో ఖాన్.. రషీద్ కు మద్దతుగా నిలిచాడు. జిలానీపై హత్యాయత్నం కేసు నమోదు చేశారు. ఆ తర్వాత రషీద్, ఖాన్ గ్యాంగ్‌లో మరి కొందరు గత ఏడాది జూలైలో జిలానీ ఇంటిపై దాడి చేశారు. జిలానీ ఇంట్లో లేకపోవడంతో అతని అన్న జానీపై దాడి చేసి గాయపరిచారు. ఇంట్లో వస్తువులను ధ్వంసం చేశారు. ఇంటి ముందు వాహనాన్ని కూడా తగలపెట్టారు. ఎమ్మెల్యే బొల్లా కారణంగా పోలీసులు జిలానీ కుటుంబం ఇచ్చిన ఫిర్యాదు పట్టించుకోలేదు. యువకుడిపై దాడి కేసులో జిలానీపై హత్యాయత్నం కేసు పెట్టి జైలుకు పంపారు. దీంతో గత ఏడాది అతని టీడీపీ గూటికి చేరాడు. అదను చూసి హత్యకు పాల్పడ్డాడు. తన ఇంటిపై రషీద్ దాడి చేసిన రోజే ప్రత్యర్థిని మట్టుబెట్టాడు. జిలానీ, రషీద్‌ల మధ్య ఉన్న వ్యక్తిగత శతృత్వాలకు రాజకీయాలు అండగా నిలవడతంతో అవి కాస్త హత్యలకు తెగించేలా ప్రోత్సహించాయి. వినుకొండలో హత్య తర్వాత ముఖ్యమంత్రి చంద్రబాబు శ్వేతపత్రం విడుదలను కూడా వాయిదా వేసుకున్నారు. గురువారం శాంతిభద్రతలపై సచివాలయంలో చంద్రబాబు శ్వేతపత్రం విడుదల చేయాల్సి ఉంది. అదే సమయంలో వినుకొండ హత్య తీవ్ర సంచలనం సృష్టించడంతో ఆ కార్యక్రమాన్ని వాయిదా వేసుకున్నారు. వచ్చే వారం మొదలయ్యే అసెంబ్లీ సమావేశాల్లో వాటిని విడుదల చేయాలని నిర్ణయించారు. వినుకొండలో జరిగిన హత్యపై వైసీపీ అధ్యక్షుడు ప్రధానికి లేఖరాశారు. రాష్ట్రంలో శాంతిభద్రతలు క్షీణించాయని, వైసీపీ కార్యకర్తలపై దాడులకు పాల్పడుతున్నారని ఆరోపించారు. రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన టీడీపీ కూటమి, ఆ వెంటనే.. ఈ ఎన్నికల్లో తమను సమర్థించని, తమకు ఓటు వేయని వారిని లక్ష్యంగా చేసుకుంది. ముఖ్యంగా మా పార్టీ.. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, సానుభూతిపరులను వేధించడమే పనిగా పెట్టుకుంది. తమ కార్యకర్తల్ని కొట్టడం, చంపడం, దారుణంగా వేధించి భయానక పరిస్థితులు సృష్టించడం వంటివన్నీ చేస్తున్నారు. ఇందులో భాగంగా ఆస్తులు విధ్వంసం చేస్తున్నారు. ఇళ్లు, భవనాలు కూల్చేస్తున్నారు. వ్యాపార సంస్థలపైనా దాడులు చేస్తున్నారు. పట్టపగలు యథేచ్ఛగా కొనసాగుతున్న ఈ ఘటనలు రాష్ట్రంలో ఒక భయానక పరిస్థితి నెలకొనేలా చేస్తున్నాయని లేఖలో పేర్కొన్నారు. శుక్రవారం హత్యకు గురైన రషీద్‌ను పరామర్శించేందుకు వినుకొండ వెళ్లారు. పార్టీలు మారినా పాలనలో మార్పు రాకపోవడంపై ఏపీ ప్రజల్లో నిర్లిప్తత ఏర్పడింది. కొత్త ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నెలరోజుల్లోనే రాజకీయ వాతావరణం హింసాత్మకం తయారవడం ఆందోళన కలిగిస్తోంది. గతంలో చంద్రబాబు అధికారంలో ఉన్న సమయంలో శాంతి భద్రతలకు ప్రాధాన్యత ఇచ్చేవారు. ప్రస్తుతం సీనియర్ ఐఏఎస్, ఐపీఎస్ అధికారుల్లో చాలామంది సేవల్ని ప్రభుత్వం వాడుకునే పరిస్థితులు లేవు. గతంలో వైసీపీకి అనుకూలంగా వ్యవహరించారనే కారణాలతో వారిని పూర్తిగా పక్కన పెట్టేశారు. కొత్తగా ఎన్నికైన ప్రభుత్వానికి బోలెడు సవాళ్లు ఉన్నాయి. ఆర్థికంగా తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటోంది. ఓ వైపు ఎన్నికల హామీల అమలుపై పైసపైస కూడబెట్టుకుంటోంది. ఈ క్రమంలో రాజకీయంగా ప్రత్యర్థులు బలపడేలా జరుగుతున్న ఘటనలు, వాటిని కనీసం ఖండించలేని వాతావరణం రాష్ట్ర ప్రజల్ని అయోమయంలో పడేస్తున్నాయి. పార్టీలు, ప్రభుత్వాలు మారినా ఏపీ తలరాత మారదనే ఆందోళన వ్యక్తం అవుతోంది.

# ఏజెన్సీలో భారీ వర్షం

## స్థంభించిన జనజీవనం

ఏలూరు, రెండు రోజులుగా ఏజెన్సీ ప్రాంతంలో ఎడతెరిపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాలకు జనజీవనం పూర్తిగా స్తంభించింది. ఏలూరు జిల్లాలోని పోలవరం, బుట్టాయిగూడెం, జీలుగుమిల్లి, వేలేరుపాడు, కుక్కునూరు, తదితర గ్రామాలలో కు వెళ్లే రహదారులపై వాగులు ఉదృతంగా ప్రవహిస్తున్నాయి. బుట్టాయిగూడెం మండలం రెడ్డిగణవవరం నుంచి రామారావు పేట వెళ్లే రహదారి మధ్యలో జల్లేరు వాగు ఉధృతికి కాజ్వే కింద ఉన్న సిమెంట్ తూరలు కొట్టుకుపోయాయి. బుట్టాయిగూడెం మండలం కామవరం అటవీ ప్రాంతంలో ఉన్న శ్రీ గుబ్బల మంగమ్మ తల్లి ఆలయం వద్ద వాగులు ఉదృతంగా ప్రవహించడంతో ఆలయానికి వెళ్లే మార్గాలు ఛిద్రం గా మారాయి. దీంతో ఆలయ కమిటీ సభ్యులు, గిరిజనులు కలిసి రోడ్డుకు అడ్డంగా పడి ఉన్న భారీ వృక్షాలు జెసిబి సహాయం తో తొలగించి రాకపోకలకు వీలు కల్పించారు. మరో రెండు రోజులపాటు ఏజెన్సీలో వర్షాలు విస్తారంగా పడనున్న నేపథ్యంలో గిరిజన గ్రామాలకు రాకపోకలు అంతరాయం ఏర్పడే అవకాశం ఉంది.



# ఖతర్ వాసికి లోకేష్ భరోసా

అమరావతి సౌదీ అరేబియాలో దుర్భర జీవితం గడుపుతున్న మరో తెలుగువాడికి మంత్రి నారా లోకేష్ భరోసా ఇచ్చారు. నకిలీ ఏజెంట్ చేతిలో మోసపోయి దుర్భర జీవితం గడుపుతున్నా అంటూ ఎక్స్ లో వీడియో వీరేంద్ర కుమార్ పోస్టు చేసాడు. ఖతర్ లో ఉద్యోగం ఇప్పిస్తానని మోసగించి సౌదీలోని ఎడారిలో ఒంటెల మధ్య తనని పడేశారని వీరేంద్ర ఆవేదన పడ్డాడు. తీవ్ర అనారోగ్యంతో బాధపడుతూ బతకలేకపోతున్నానని వీడియో పోస్ట్ చేసాడు. వీరేంద్ర వీడియో చూసి మంత్రి నారా లోకేష్ స్పందించారు. ధైర్యంగా ఉండాలని, స్వస్థలానికి తిరిగి తీసుకొచ్చే బాధ్యత తనదని లోకేష్ హామీ ఇచ్చారు.

## గురు పూర్ణిమ సందర్భంగా సూర్యనారాయణ స్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు...

కర్నూలు జిల్లా ప్రతినిధి జూలై 20 విభారె న్యూస్..లోక కళ్యాణార్థమ్ 21-07-2024 ఆదివారం గురూ పూర్ణిమపర్వదినం పురస్కరించుకొని విశేషముగా ఉదయం 6: 00గం.. ల నుండి తైలాభిషేకములు జరుగును. అలాగే భక్తులు తమ కోరికలను, ఎలాంటి సమస్యలనైనా తొలగిపోవడానికి, గురు బలం కొరకు స్వామివారికి దత్త ఫలం గురు పౌర్ణమి సందర్భంగా కట్టుకోవచ్చును ఉదయం 9:00 సామూహిక శ్రీ రమా సహిత సత్యనారాయణ స్వామి వ్రతములు జరుగును. ఉదయం11: 00గం.. లకు..శ్రీ దత్త హోమములు లక్ష్మి గణపతి హోమం, లక్ష్మీ నారాయణ హోమం,నవగ్రహ హోమం వేదోక్తముగా జరుగును. పూజా కార్యక్రమముల అనంతరం అన్నదాన కార్యక్రమం జరుగును.అన్నదాన కార్యక్రమంకు భక్తులు తమ వంతు సహాయ సహకారములు అందించగలరు.తైలాభిషేకం -200108 జంటలతో సామూహిక సత్యనారాయణ వ్రతం రుసుము -500వ్రతసంకల్పం -116ప్రధానదత్తహోమం -3500హోమ సంకల్పం -116సంప్రదించగలరు ..వంశీకృష్ణ శర్మ9440533770 శ్రీధర్ శర్మ..దేవాలయంఫోన్‌పేగూగుల్‌పేనెంబరు:7995202082..8896123777

## జిల్లా విద్యాశాఖ అధికారిని కలిసిన కర్నూలు జిల్లా సిఆర్పిఎఫ్ కన్వీనర్ డాక్టర్ లింగన్న,



ఎమ్మిగనూరు జూలై 20 విభారె న్యూస్..జిల్లా విద్యాశాఖ అధికారి కె శ్యాముల్ ని జిల్లా విద్యాశాఖ కార్యాలయం నందు మర్యాదపూర్వకంగా కర్నూలు జిల్లా సిఆర్పిఎఫ్ కన్వీనర్ డాక్టర్ లింగన్న తానే స్వయంగా వెళ్లి కలిశారు ఈ సందర్భంగా కన్వీనర్ జిల్లా విద్యాశాఖ అధికారితో మాట్లాడుతూ ఆయా మండలాలలో కస్తూర్బా విద్యాలయం నందు దరఖాస్తు చేసుకున్న వారికి సీట్లు సీట్లు రానందుకు బడి బయటే ఉన్నారని ఆ పిల్లలకు మీరు సహకరించాలని కన్వీనర్ డీఈఓ ని కోరారు అప్పుడు వెంటనే డిఈఓ స్పందించి జి సి డి వో కి సమాచారం ఇచ్చారు.జి సిడి వో స్పందించి మీ పిల్లలకు కస్తూర్బా గాంధీ గురుకుల విద్యాలయంలోఅవకాశం కల్పించేలా సహకరిస్తానని కన్వీనర్ కి హామీ ఇచ్చారు ఈ కార్యక్రమంలో విద్యార్థిని తల్లిదండ్రులు సురేష్ వీరేష్ పాల్గొన్నారు..

## భారీగా కర్ణాటక మద్యము పట్టివేత..



ఎమ్మిగనూరు జూలై 20 విభారె న్యూస్..మద్యం తరలిస్తున్న ఆటో సీజ్,మొత్తం నలుగురు వ్యక్తులు మీద కేసు నమోదు చేసి రిమాండుకు తరలింపు,కర్నూలు జిల్లా ఎస్పీ జి. బిందుమాధవ్ ఐ.పి.యస్, జిల్లా స్పెషల్ ఎన్ఫోర్స్మెంట్ ఆఫీసర్ ఎన్.నాగరాజు ల ఆదేశాల మేరకు ఎన్ఫోర్స్మెంట్ సూపరింటెండ్ ఎన్.రవికుమార్ పర్యవేక్షణలో కర్నూల్ డి టి ఎఫ్,ఎమ్మిగనూరు సెబ్ పోలీస్ లు రాంపురం పంపు హౌస్ వైపు నుంచి ఆటోలో రవాణా అవుతున్నకర్ణాటక మద్యమును, ఆటోను పట్టుకున్నారు. ఆటోలో మొత్తం (11) బాక్సుల కర్ణాటక మద్యము (384 నిప్స్, 288 డిప్స్) టెట్రా ప్యాకెట్లు సీజ్ చేసి, మహీంద్రా ఆల్ఫా డి ఎక్స్ ఆటో ను కూడా సీజ్ చేశారు. ఆటోలో మద్యము తరలిస్తున్న మాదిగ ప్రేమ్ కుమార్, మోదిలియర్ రవి, తెలుగు మంతేష్, మొదలియ హరికృష్ణ లను అరెస్టు చేసి రిమాండుకు తరలించడమైనదిఈ దాడులలో డి టి ఎఫ్ కర్నూలు ఈఐఈ . నరసానాయుడు, డి టి ఎఫ్ కర్నూలు కానిస్టేబుల్స్ కర్ణాకర్, బషీర్ షేక్ షావలి, ఎమ్మిగనూరు ఈ ఐ పి. భార్గవ రెడ్డి, హెడ్ కానిస్టేబుల్స్,వి.లింగ ప్రసాద్, ఎ.గోపాల్, కానిస్టేబుల్స్ భరత్, నరసింహ రెడ్డి, లక్ష్మన్నలు పాల్గొన్నారు.

## 11 కేవీ షిఫ్టింగ్ కారణంగా కరెంటు బంద్...

విభారే న్యూస్ డోన్ మా ప్రతినిధి:-జూలై 20 ఆదివారం 21.7.24 డోన్ లోనిటౌన్1,2 ఫీడర్ల కింద మరమ్మతులు కారణం చేత కొత్త బస్టాండ్,డేవిడ్‌నగర్,మాదన్ననగర్,కొత్తపేట,కృష్ణానగర్, పాతపేట,ఇందిరానగర్, తారక రామనగర్,కంబాలపాడురోడ్డు, నెహ్రు నగర్, పోలీస్ స్టేషన్, పాత బస్టాండ్ ప్రాంతాలలోఉదయం10:00 గంటల నుంచి మధ్యాహ్నం 1:00 వరకు కరెంటునిలిపివేయడం జరుగుతుంది.అలాగేఇండస్ట్రియల్ సబ్ స్టేషన్‌పరిధిలో11కెవి కనపకుంటఫీడర్‌కింద లైన్ షిఫ్టింగ్ కారణంగా సబ్ స్టేషన్‌ల పరిధిలోనిద ర్మారం,కనపకుంట,చింతలపేట,గోనవిపల్లి గ్రామాలకు మధ్యాహ్నం12 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు కరెంటుఉండదని11కెవి లైన్ షిఫ్టింగ్ కారణంగా రైతులకు ఇచ్చే త్రీ ఫేస్ కరెంటు తెల్లవారుజామున5గంటలనుంచి12గంటల వరకు ఉంటుందనిఏ.ఈ నాగేశ్వరరెడ్డి తెలియజేశారు. రైతులు సహకరించవల సిందిగా కోరారు.



# ఎస్పీ కె. రఘువీర్ రెడ్డి కి ఆత్మీయ వీడ్కోలు

## ఘనంగా నిర్వహించిన జిల్లా పోలీసు అధికారులు



విభారె న్యూస్ నంద్యాల మా ప్రతినిధి జూలై 20-2022 సంవత్సరం నందు కొత్తగా నంద్యాల జిల్లా ఏర్పడినప్పటి నుండి సుమారు రెండు సంవత్సరాల నాలుగు నెలలు జిల్లాకు మొదటి ఎస్పీగా బాధ్యతలు చేపట్టిన జిల్లా ఎస్పీ కె.రఘువీర్ రెడ్డి బదిలీపై వెళున్న సందర్భంగా జిల్లా పోలీస్ అధికారులు నంద్యాల పట్టణంలోని సూరజ్ గ్రాండ్ హోటల్ లోని కాన్ఫరెన్స్ హాల్ నందు నూతనంగా బాధ్యతలు చేపట్టిన జిల్లా ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా ఆధ్వర్యంలో ఘనంగా ఆత్మీయ వీడ్కోలు సమావేశం నిర్వహించారు. ఈ సమావేశం నందు బదిలీపై వెళున్న ఎస్పీ గారిని పోలీసు అధికారులు పూలమాలలు, పుష్పగుచ్చాలు, శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా నంద్యాల జిల్లా ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా మాట్లాడుతూ జిల్లా ఏర్పడినప్పటినుండి సరైన వనరులు లేకున్నా జిల్లాలో చాలా సమస్యలు ఉన్న ఎస్పీ రఘువీర్ రెడ్డి గారు చాలా సమర్థవంతంగా కష్టపడి పనిచేశారని గడిచిన ఎన్నికలలో ఎలాంటి గొడవలు అల్లర్లకు (ఆస్తి,ప్రాణ నష్టంకు) తావులేకుండా చాలా సమర్థవంతంగా పనిచేశారని అభినందించారు. మాకు మీ సహాయ సహకారాలు సూచనను అందించాలని తెలియజేశారు.జిల్లా పోలీసు అదికారులు సిబ్బంది కలిసికట్టుగా పనిచెయ్యాలని ఏ చిన్న పొరపాటు జరిగిన అందరికీ చెడ్డపేరు వస్తుంది.కావున చిన్న చిన్న సమస్యలను త్వరగా పరిస్కరించాలని పోలీసు అదికారులకు తెలియజేశారు. ఈ సందర్భంగా బదిలీపై వెళున్నా జిల్లా ఎస్పీ కె.రఘువీర్ రెడ్డి మాట్లాడుతూ సుమారు 2 సంవత్సరాల 4 నెలల కాలంలో చేపట్టిన ప్రతి కార్యక్రమానికి పోలీస్ అధికారులు, సిబ్బంది అందించిన సహకారం అభినందనీయమని, మీరు అందించిన సేవలను ఎన్నడు మరువలేనన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు డీఎస్పీ లు సీఐలు ఎస్సై లు పోలీసులు పాల్గొన్నారు.

## టిడ్కో కాలనీల్లో మౌలిక వసతులు సమకూర్చండి:

## జిల్లా కలెక్టర్ రాజకుమారి గణీయా



విభారె న్యూస్ నంద్యాల మా ప్రతినిధి జూలై 20-నంద్యాల, ఆళ్లగడ్డ, డోన్ పట్టణాలలోని టిడ్కో కాలనీలలో మౌలిక వసతులు ఏర్పాటు చేసి లబ్ధిదారులు ఇళ్లలో చేరేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి టిడ్కో అధికారులను ఆదేశించారు. శనివారం కలెక్టర్ ఛాంబర్ లో గృహ నిర్మాణాల ప్రగతిపై సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి మాట్లాడుతూ నంద్యాల పట్టణంలోని ఎస్ఆర్బిసి టిడ్కో కాలనీలో 2096 గృహాలు నిర్మించి అన్ని మౌలిక వసతులు ఏర్పాటు చేసారని... స్పెషల్ డ్రైవ్ నిర్వహించి లబ్ధిదారులు గృహాలలో చేరేలా చర్యలు చేపట్టాలని టిడ్కో అధికారులను ఆదేశించారు. అయ్యలూరు మెట్ట టిడ్కో కాలనీలలో 2272 గృహాలు నిర్మించారని ఇబ్బందికరంగా ఉన్న త్రాగునీటి సమస్యను ఆర్డబ్ల్యూఎస్ ద్వారా పరిష్కరించేందుకు త్వరితగతిన చర్యలు తీసుకోవాలని ఆమె సూచించారు. నందమూరి నగర్ లో 720, డోన్ పట్టణంలో 288 టిడ్కో గృహాలు నిర్మించారని లబ్ధిదారులను ప్రోత్సహించి ఇళ్లలో చేరే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. ఆళ్లగడ్డ పట్టణంలో 1392 టిడ్కో గృహాలకు గాను 950 మంది లబ్ధిదారులు చేరారని మిగిలిన లబ్ధిదారులు కూడ చేరే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. టిడ్కో కాలనీలన్నింటినీ తాను స్వయంగా పర్యవేక్షించి లబ్ధిదారులు చేరేలా చర్యలు తీసుకుంటామని కలెక్టర్ తెలిపారు.గృహ నిర్మాణాలు వేగవంతం చేయండి. 318 లే అవుట్ లలో 51,076 ఇళ్ల మంజూరులో 26,445 గృహాలు పూర్తి చేశారని... వంద రోజుల ప్రణాళికలో భాగంగా బేస్మెంట్ స్థాయిలో ఉన్న గ్రహాలను రూఫ్ లెవెల్ కు, రూఫ్ దశలో ఉన్న గృహాలను పూర్తి స్థాయికి తీసుకొచ్చేందుకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని హౌసింగ్ ఇంజనీరింగ్ అధికారులను కలెక్టర్ ఆదేశించారు. డిసెంబర్ 31 నాటికి కేటాయించిన 14,899 గృహాల లక్ష్యాన్ని వేగవంతంగా పూర్తి చేసేందుకు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని హౌసింగ్ ఇంజనీర్లను ఆదేశించారు. ప్రధానమంత్రి గ్రామీణ స్వరాజ్ యోజన కింద సొంత స్థలాలలో చేపట్టిన 12,655 గృహాల నిర్మాణం కూడా వేగవంతంగా పూర్తి చేయాలన్నారు. గృహ నిర్మాణాలకు సంబంధించి ప్రతిరోజు సమీక్షించి పురోగతిని పరిశీలించాలన్నారు. పీఎం జన్మాన్ కింద గిరిజన ప్రాంతాల్లో నిర్మించే 451 గృహాల నిర్మాణాన్ని కూడా చేపట్టి పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు. గృహాలు నిర్మించుకునే లబ్ధిదారులు గ్రామీణ ఉపాధి హామీ కూలీలయితే 90 రోజుల పని దినాలు కల్పించాలని ఆమె ఆదేశించారు. గృహాలు నిర్మించుకొనే లబ్ధిదారులకు ఇసుక, సిమెంటు, ఇటుక తదితర మెటీరియల్ సరఫరా లో ఇబ్బంది లేకుండా చూ న్నారు. పేమెంట్ కు సంబంధించిన బిల్లులు కూడా ఎప్పటికప్పుడు అప్లోడ్ చేయాలని ఆమె ఆదేశించారు .ఈ సమావేశంలో టిడ్కో ఎస్ఈ రాజశేఖర్, హౌసింగ్ ప్రాజెక్టు డైరెక్టర్ వెంకటసుబ్బయ్య, హౌసింగ్ ఈఈ శ్రీహరిగోపాల్ పాల్గొన్నారు.


# నేడు శాకంబరీగా కామేశ్వరి అమ్మవారు

## శాకంబరీ ఉత్సవాలకు వెయ్యి కేజీల కూరగాయలు వితరణ చేసిన మార్కెట్ ప్రసాద్



విభారె న్యూస్ నంద్యాల మా ప్రతినిధి జూలై 20-మహానంది క్షేత్రంలో వెలసిన శ్రీ కామేశ్వరీ దేవి అమ్మవారు ఆదివారం శాకంబరీ దేవిగా భక్తులకు దర్శనం ఇవ్వనున్నారని ఆలయ అధికారులు శనివారం ఓ ప్రకటనలో తెలిపారు. ఆషాడమాసం, శుద్ధ పౌర్ణమిని పురస్కరించుకుని. మహానందిలోని కామే శ్వరిదేవి అమ్మవారికి ఆదివారం శాకంబరీ ఉత్సవం నిర్వహిస్తున్నట్లు వేదపండితుడు బ్రహ్మశ్రీ చెండూరి రవిశంకర అవధాని తెలిపారు. ఈఓ నల్లకాల్వ శ్రీనివాసరెడ్డి ఆధ్వర్యం లో జరిగే కార్యక్రమానికి నంద్యాలకు చెందిన కూరగాయల వ్యాపారి లక్కనబోయిన ప్రసాద్ వెయ్యి కేజీల కూరగాయలు వితరణ చేయనున్నారని తెలిపారు . మార్కెట్ ప్రసాద్ మాట్లాడుతూ ప్రతి సంవత్సరం శాకాంబరీ ఉత్సవమునకు కావలసిన కూరగాయల పండ్లు తదితరుల అకు కూరలను వితరణ చేస్తున్నానని అన్నారు. అలాగే ప్రతి రోజూ ఆలయ అధికారులు నిత్యం అన్నదానం కు సరిపడు కూరగాయలను ఇస్తున్నట్లు తెలిపారు. అంతా ఆ శివ లీల మహిమ అని అన్నారు. ఎప్పుడు అయినా సరే దేవస్థానం లో జరుగు కార్యక్రమాలకు నా వంతు సహయ సహకారాలు అందిస్తానని అన్నారు.

## నేడు గురు పౌర్ణమి సందర్భంగా శ్రీ దత్త సాయి దేవాలయంలో విశేష పూజలు....



ఎమ్మిగనూరు జూలై 20 విభారె న్యూస్.ఆషాడ శుద్ధ పౌర్ణమి 21 వ తేదీ ఆదివారము గురుపౌర్ణమిని పురస్కరించుకొని శ్రీ దత్త సాయి దేవాలయంలో ప్రాతః కాలం నుంచే గం.5.15 నిమిషములకు కాగడ హారతి,గం.7.00 నుండి 8.30 వరకు శ్రీ దత్త సాయి బాబా, ద్వాదశ జ్యోతిర్లింగాలకు పంచా మృతాభిషేకము, ఉ.10.00. నుండి శ్రీ షిరిడి సాయిబాబా వారికి సహస్రనామావళి, ఊది అర్చన (భస్మము) మ.12.00 గం.లకు మధ్యాహ్న హారతి,గం .1.00 కు భక్తాదులకు అన్నదాన కార్యక్రమము, సా.5.00 గం.లకు పురవీధుల గుండా సాయినాథుని పల్లకి ఊరేగింపు, సా.6.00 గం.లకు సంధ్యా హారతి తదుపరి తీర్థ ప్రసాద వితరణ, రా.9.00 గం.లకు శేజా హారతి చే పూజా కార్యక్రమమలన్నియు ముగియను. పూజకు కావలసిన ఊది, సాయినాథుని ఫోటో, ప్రతిమను ఆలయ కమిటీ వారే సమకూర్చేదరు. పంచామృతాభిషేకం చేయు భక్తులు ఎలాంటి డబ్బులు చెల్లించనవసరము లేదు. ఉచితంగా చేయించబడును. భక్తాదులందరూ పై పూజా కార్యక్రమంలో పాల్గొని శ్రీ దత్త సాయినాథుని కృపకు పాత్రులగవలెనని శ్రీ దత్త సాయి సేవా సమితి వారు పిలుపునిచ్చారు.

## చెడిపోయిన వాటిని వినియోగిస్తే కఠిన చర్యలు

### హెల్త్ ఆఫీసర్ డాక్టర్ అంకి రెడ్డి



విభారె న్యూస్ నంద్యాల మా ప్రతినిధి జూలై 20-చెడిపోయిన వాటిని నిల్వ ఉంచిన పదార్థాలను వినియోగిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని మున్సిపల్ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ అంకి రెడ్డి పేర్కొన్నారు. శనివారం పట్టణంలోని పలు హోటళ్ల పై మున్సిపల్ అధికారులతో ఆయన ఆకస్మిక దాడులు నిర్వహించారు. హోటల్ యజమానులకు నిల్వ ఉంచిన పదార్థాలను, చెడిపోయిన వాటిని వినియోగిస్తే చట్ట పరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హోటల్ యజమానులను హెచ్చరించారు. షాప్ యజమానులకు పలు సూచనలు జారీ చేశారు. హెల్త్ ఆఫీసర్ వెంట శానిటేషన్ సూపరైజర్ లక్ష్మినారాయణ. శివ ప్రసాద్ రెడ్డి. మున్సిపల్ సిబ్బంది తదితరులు ఉన్నారు.

## అన్న క్యాంటీన్ పనులు పరిశీలన



విభారె న్యూస్ నంద్యాల మా ప్రతినిధి జూలై 20- పట్టణంలోని అన్న క్యాంటీన్ను మున్సిపల్ కమిషనర్ నిరంజన్ రెడ్డి శనివారం పరిశీలించారు . అన్న క్యాంటీన్ ఏర్పాటు చేసే నిమిత్తం తాగునీరు, టాయ్లెట్లు, వాష్బిసిన్, తలుపులు, ఎలక్ట్రికల్, పంకాలు, వంటి పలు సౌకర్యాల గురించి పరిశీలించారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు పూర్తి స్థాయిలో అన్న క్యాంటీన్ భవనానికి మరమ్మతులు చేయించేలా చర్యలు తీసుకుంటామని కమిషనర్ తెలిపారు. కమిషనర్ వెంట మున్సిపల్ ఎమ్ ఈఈ రమణ మూర్తి . డీఈ మదు కుమార్. సిబ్బంది ఉన్నారు

## వేల్పనూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆకస్మిక తనిఖీ



విభారె న్యూస్ నంద్యాల మా ప్రతినిధి జూలై 20-వేల్పనూర్ ప్రాదమికఆరోగ్యకేంద్రాన్ని ఆకస్మికముగా తనిఖీ చేసిన జిల్లా వైద్యాధికారి డాక్టర్ వెంకట రమణ . ఈ ఆకస్మిక తనిఖీ లో భాగముగా ప్రాదమిక ఆరోగ్యకేంద్రములోని ఓపి లో వచ్చినటువంటి రోగులకు అందుచున్న సేవల గురించి ఆరా తీశారు. వైద్యాధికారి కి మరియు వైద్య సిబ్బందికి ప్రాదమిక ఆరోగ్య కేంద్రమునకు వచ్చే రోగుల పట్ల స్నేహపూర్వకమైన వాతావరణాన్ని క్రియేట్ చేయవలేనని ఆదేశాలు జారి చేయడమైనది. ప్రాదమిక ఆరోగ్యకేంద్రములోని మందుల గదిని, కాంపుల వార్డ్ ను. ల్యాబ్ ను మరియు వ్యాధినిరోధకాల గదిని, ప్రాదమిక ఆరోగ్యకేంద్రములో బయట మరియు లోపల పరిసరాలను పరిశుభ్రంగా పెట్టుకోవాలని సూచించారు . ప్రాథమిక ఆరోగ్య కేంద్ర పరిధిలో ఉన్నటువంటి గర్భవతులను మరియు బాలింతలనుమాతా శిశు సంరక్షణ చర్యలు పకడ్బందీగా నిర్వహించవలేనని. ఏ ఒక్క మాతా శిశు మరణంసంభవించకుండా పటిష్టమైన చర్యలు చేపట్టవలేనని ఆదేశాలు జారిచేసారు .

EDITED, PRINTED,PUBLISHED AND OWNED BY AVULA VIJAYA BHASKARA REDDY PRINTED AT SRI SANTOSH PRINTERS SHOP NO. 67-58/A2,OPP TAMIL NADU MERCANTILE BANK, OLD BUSTAND, KURNOOL- 518 001. ANDHRA PRADESH. PUBLISHED FROM AVULA HUSSAIN REDDY COLONY,7-5-230, NANDYAL ROAD ALLAGADDA-518 543. KURNOOL DISTRICT. ANDHRA PRADESH. EDITOR : AVULA VIJAYA BHASKARA REDDY. RNI No : APTEL/2019/77190